తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
20 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 126
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# రెచ్చగొట్టేవారి ఉచ్చులో పడకండి

- నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న విపక్షాలు
- వారి హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదు
- ఇప్పుడేమో ఆందోళనతో అడ్డం పడుతున్నారు
- గ్రూప్-1 పరీక్షలు యథాతథంగా సాగుతాయి
- సీఎం రేవంత్ రెడ్డి మరోమారు స్పష్టీకరణ

మీకు ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం



హైదరాబాద్,
బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 ఏళ్లపాటు ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేసిందని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇప్పుడేమో పోటీ పరీక్షలను వాయిదా వేయాలని అంటోందని అన్నారు. పోలీసు డ్యూటీ మీట్ -మిగతా 2 లో



## జీవో 29 వెనక రిజర్వేషన్ల రద్దు కుట్ర

- బీఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు

హైదరాబాద్,
జీవో 29 వెనుక రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర దాగి ఉందని అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళన -మిగతా 2 లో



## మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసే యత్నం

- మురికినీటి యంత్రాలను ఉపయోగించడం మేలు
- ఇప్పటికే ఏర్పాటుచేసిన వాటిని ఉపయోగించాలి
- నాగోలు శుద్ధి కేంద్రాన్ని సందర్శించిన కేటీఆర్

హైదరాబాద్,
మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ( విమర్శించారు. రూ. 26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు.

-మిగతా 2 లో



## దేశ భవిష్యత్‌ను నిర్ణయించే మహా ఎన్నికలు

- దేశరాజకీయాలను ఈ ఫలితాలు మారుస్తాయన్న అఖిలేశ్
- మహా వికాస్ అఘాడీ పొత్తులో ఎస్పీకి 12 సీట్లు


ముంబయి,
మహారాష్ట్రలో నవంబర్ 20న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రతిపక్ష 'మహా వికాస్ అఘాడీ' సీట్ల పంపకంలో భాగంగా సమాజ్‌వాదీ పార్టీకి 12 స్థానాలు ఇవ్వాలని కోరినట్లుగా -మిగతా2 లో

# జీవో 29 రద్దు చేయండి

- కదం తొక్కిన నిరుద్యోగులు
- చలో సెక్రెటేరియట్‌కు పిలుపునిచ్చిన కేంద్ర మంత్రి బండి
- తెలుగుతల్లి ఫ్లైఓవర్ వద్ద అడ్డుకున్న పోలీసులు
- నిరుద్యోగులకు మద్దతు తెలిపేందుకు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు
- గో బ్యాక్ అంటూ బీజేపీ కార్యకర్తల నినాదాలు
- ఇరు పార్టీల శ్రేణుల మధ్య తోపులాట
- బండి సంజయ్ ను బీజేపీ ఆఫీస్‌కు తరలించిన పోలీసులు

హైదరాబాద్
జీవో 29 రద్దు చేయాలనీ, గ్రూపు-1 మెయిన్స్ పరీక్ష వాయిదా వేసి సుప్రీంకోర్టు తీర్పు తర్వాతనే నిర్వహించాలని నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనలు రాజకీయ రంగు పులుముకున్నాయి. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో -మిగతా 2 లో





## గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు

హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాట్లు: డీజీపీ

హైదరాబాద్,
గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లో -మిగతా 2 లో



## కేటీఆర్, హరీష్‌లు బుద్ధి ఉండే మాట్లాడుతున్నారా?

- లక్షల కోట్లు దోపిడీ చేసి రోడ్ల మీద పడుతారా
- అనేక పథకాల పేరుతో దోచుకుని నీతులు చెబుతారా
- మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్,
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రస్థాయిలో -మిగతా 2 లో

## జీవో 29తో ఆ వర్గాలకు అన్యాయం

- ఎమ్మెల్యేలు సీఎంను నిలదీయండి
- రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్న రేవంత్ సర్కార్
- నిరుద్యోగుల గొంతుక కోదండరామ్ ఎక్కడీ : ఎమ్మెల్యే హరీశ్‌రావు



-సిద్దిపేట
"రాహుల్ రాజ్యాంగం పట్టుకుని దేశమంతా తిరుగుతారు.. వారి ప్రభుత్వం ఆ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు? జీవో 29తో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది.." అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. రిజర్వేషన్ల అమలులో రాజ్యాంగ స్ఫూర్తికి -మిగతా 2 లో

# రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడకండి

(మొదటి తరువాయి)

ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు ఈ నెల 21 నుంచి యథాతథంగా జరుగుతాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'పరీక్షలకు సిద్ధం కండి. 95శాతం మంది అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నారు. మరో 5శాతం మంది డౌన్లోడ్ చేసుకోండి. ప్రతిపక్షాల మాయమాటలను నమ్మకండి. వారు చేయరు..ఇప్పుడున్న ప్రభుత్వం చేయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. మేం వచ్చాకే వేల ఉద్యోగాలు కల్పిస్తున్నాం' రేవంత్ పేర్కొన్నారు. 'తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేశాం. పదేళ్లుగా వాయిదాలు పడుతున్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేశాం. 15 వేల మంది పోలీస్ సిబ్బందిని కొత్తగా నియమించాం.1,637 ఇంజినీరింగ్ పోస్టులు, 65 రోజుల్లోనే 11,067 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేశాం. నిరుద్యోగుల భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ది పొందాలని కొందరు చూస్తున్నారని, వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. 564 గ్రూప్ వన్ పోస్టుల నియామకాల కోసం మెయిన్స్ పరీక్షను సోమవారం నిర్వహించబోతున్నం. ప్రతిపక్షాల ఉద్యోగాలు పోయాయి. వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి. గతంలో ఉన్న జీఓ 55 రద్దుచేసి గ్రూప్ వన్ నోటిఫికేషన్ ఇచ్చాం. అదే సమయంలోనే జీఓ 29 తెచ్చాం. ఈ జీవో ద్వారా రిజర్వేషన్లు ఖాళీల భర్తీ విషయంలో ఒక పోస్టు ఖాళీగా ఉన్న 1:50 పిలవాలని నిర్ణయించాం. 31 వేల మందికి పైగా మెయిన్స్కు అర్హత సాధించారు. ఇప్పుడు 1:100 లెక్కన పిలవాలి అని ఆందోళన చేస్తున్నారు. నోటిఫికేషన్లో ఇచ్చిన నిబంధనలను మధ్యలో మారిస్తే కోర్టులు ఊరుకుంటాయా అని ప్రశ్నించారు. నోటిఫికేషన్ ఇచ్చే సమయంలోనే 1:100 కోరుకుని ఉంటే మీ ఆలోచనకు తగ్గట్టే ఇచ్చేవాళ్లం అన్నారు. నోటిఫికేషన్లు రద్దయి, యువత రోడ్డుమీద పడితే ఆలోచించే వారిని దూరం పెట్టాలని అన్నారు. రిజర్వేషన్ ప్రకారమే సెలెక్ట్ చేస్తే వేలమంది ఎస్సీ, ఎస్టీలకు అవకాశం వచ్చింది. రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేస్తుంటే కొంతమంది గందరగోళం సృష్టిస్తూ ఉన్నారు. 10 ఏళు



అధికారంలో ఉన్నప్పుడు కనీసం మీకు అపాయింట్మెంట్ అయినా ఇచ్చారా..? ప్రజా యుద్ధనౌక గద్దర్ సమస్యలు చెప్పుకోవడానికి వెళ్తే నాలుగు గంటలపాటు ఎండలో నిల్చోబెట్టిన నీచమైన చరిత్ర వాళ్లది. గ్రూప్ 1 హాల్ టికెట్లు 95 శాతం మంది తీసుకున్నారు.. ఇంకా తీసుకొని వారు హాల్ టికెట్లు తీసుకొని పరీక్షకు సన్నద్ధంకండని సిఎం సూచించారు. న్యాయస్థానాలు కూడా ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల విధానాన్ని సమర్థించాయి. మీ భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆడుకుంటోంది. వారి ఉచ్చులో పడకండి. ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉంది. అన్నగా నేను పరీక్షలు నిర్వహిస్తుంటే, వద్దు అని ఆందోళన చేస్తున్నారు ఆలోచించండి. మీకు అవకాశాలు ఇవ్వడం కోసమే పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఆందోళనలను విరమించి అపోహాలకు దూరం కండి. నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నప్పుడు ఉదారంగా వ్యవహరించండి. నిరుద్యోగులపై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు.. పొరపాటున కేసులు పెడితే ఉద్యోగాలు సాధించడంలో ప్రతిబంధకంగా మారుతాయి. నిరుద్యోగులు ఆందోళన చేస్తున్న క్రమంలో కేసులు పెట్టవద్దని పోలీసులను ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసే యత్నం

(మొదటి తరువాయి)

మూసీ బఫర్ జోన్లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నాగోల్లోని ఎస్టీపీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. నాగోల్లో దేశంలోనే అతిపెద్ద మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించామని చెప్పారు. ఇక్కడ శుద్ధి చేసిన నీళ్లు నల్లగొండ జిల్లాకు పోతాయన్నారు. రేవంత్ రెడ్డి కొత్తగా చేసేదేం లేదన్నారు. ఈ ఎస్టీపీలను సక్రమంగా నడుపుకుంటే చాలన్నారు. మూసీ నది హైదరాబాద్ ఒక వరమని, దానిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలేనని చెప్పారు. హైదరాబాద్లో రోజూ 20 కోట్ల లీటర్ల మురికినీరు ఉత్పత్తి అవుతున్నదని తెలిపారు. దక్షిణాసియాలోనే వంద శాతం మురుగు శుద్ధి చేసే నగరం లేదని వెల్లడించారు. మురుగునీటిని వంద శాతం శుద్ధి చేస్తున్నది ఒక్క హైదరాబాద్లోనేనని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే ఈ ఘనతను సాధించామన్నారు. రూ.3,800 కోట్ల ఖర్చుతో ఎస్టీపీల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. నగరంలోని 54 నాలాల నుంచి మూసీలోకి మురికి నీరు వస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ఎస్టీపీలను రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్లో 57.7 కిలోమీటర్లు మూసీ ప్రవహిస్తుందన్నారు. మూసీపై 15 చోట్ల బ్రిడ్జిలను నిర్మించాలని ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు. చారిత్రక, వారసత్వ సంపదను కాపాడుతూ ఆధునికంగా నిర్మించాలని నిర్ణయించామన్నారు. బ్రిడ్జిల నిర్మాణానికి రూ.545 కోట్లు మంజూరు చేశామన్నారు. రోడ్ కం బ్రిడ్జ్ కం చెక్ డ్యాం నిర్మించాలనుకున్నామని చెప్పారు. మూసీపై రూ.10 వేల కోట్లతో భారీ స్కై ఓవర్ నిర్మించాలనుకున్నామని తెలిపారు.ఎంత శుద్ధి చేసినా మూసీ నీళ్లు తాగేవి కాదని చెప్పారు. అందువల్ల కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళ్లు తేవాలని నిర్ణయించామన్నారు. గోదవారి నుంచి నీళ్లు తెచ్చేందుకు రూ.1100 కోట్లతో ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఆ ప్రాజెక్టుకు గతేడాది మే 18న శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ఎ÷–లాన్ వేశారని చెప్పారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మూసీ బఫర్ జోన్లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తనను మూసీ వద్ద 3 నెలలు ఉండాలని అంటున్నడు.. 60–70 ఏండ్ల నుంచి ప్రజలు ఇక్కడే ఉంటున్నారని తెలుసుకోవాలన్నారు. మూసీ పక్కన తాను మూడు నెలలు కాదు మూడేండ్లు ఉంటానని స్పష్టం చేశారు. మూసీ తనకు చిన్నప్పటి నుంచి తెలుసని, కొత్తగా రేవంత్ చెప్పాల్సింది లేదన్నారు. సోకుల కోసం పేదలను రోడ్డున పడేయొద్దని ముఖ్యమంత్రికి సూచించారు. రేవంత్ తన కుర్చీ కాపాడుకోవడానికి కావాలంటే చందాలిస్తామన్నారు. 2400 కిలోమీటర్ల పొడవైన నమామి గంగే ప్రాజెక్టు కోసం ప్రధాని మోదీ రూ.40 వేల కోట్లు ఖర్చు చేశారని, మూసీ కోసం రేవంత్ కిలోమీటర్కు రూ.2700 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. మూసీకి రెండువైపుల రిటెయినింగ్ వాల్ కట్టాలని సూచించారు. మూసీ మీద ఎక్స్ప్రెస్ వే నిర్మించాలని చెప్పారు. అంతకంటే కొత్తగా రేవంత్ రెడ్డి చేయాల్సిందేమీ లేదన్నారు. మూసీ బాధితులకు తామంతా అండగా నిలబడతామని చెప్పారు. మూసీ ప్రాజెక్టుకు డీపీఆర్ లేకుండానే ఇం÷–లడెందుకు కూలగొడుతున్నారని ప్రశ్నించారు. ఇండ్లు ఖాళీ చేయాలని అధికారులు అడిగితే నిలదీయాలని ప్రజలకు సూచించారు. మూసీ పేరుతో జరుగుతున్న లూటీకి చరమగీతం పాడాలన్నారు. నాలా అభివృద్ధి పనుల వల్ల గతంలో మునిగిన కాలనీలు ఇప్పుడు సురక్షితంగా ఉన్నాయన్నారు.

# జీవో 29 రద్దు చేయండి

(మొదటి తరువాయి)

గ్రూపు–1 బాధిత అభ్యర్థులతో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడారు. శుక్రవారం జరిగిన లాఠీచార్జి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిటీలైబ్రరీలో నిరుద్యోగులతో భేటీ అయ్యేందుకు బయలుదేరిన ఆయన అకస్మాత్తుగా అశోక్నగర్ చౌరస్తాలో రోడ్డుపై బైటాయించారు. అప్పటికే అక్కడ బీజేపీ కార్యకర్తలు, నిరుద్యోగులు పెద్దఎత్తున పోగయ్యారు.'సీఎం డౌన్డౌన్.. జీవో 29 రద్దు చేయాలి.. గ్రూపు–1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలి.. న్యాయం కావాలి' అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అదే సమయంలో చలో సెక్రెటేరియేట్కు తరలిరావాలని బండి పిలుపునిచ్చారు. అయితే, నిరుద్యోగులు, బీజేపీ కార్యకర్తలు ముందుకెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. కాసేపటి తర్వాత నిరుద్యోగులు, బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని ర్యాలీగా ముందుకుసాగారు. వారిని అడ్డుకున్న పోలీసులు బండి సంజయ్ ని తరలించేందుకు యత్నించారు. కానీ, నిరుద్యోగులు అడ్డుకున్నారు. కొద్దిముందుకు వెళ్లగానే తెలుగు తల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద మరోమారు బండి సంజయ్ బైటాయించారు. ఆయనకు బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తోడయ్యారు. నిరుద్యోగులకు మద్దతుగా బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, ఆర్ఎస్.ప్రవీణ్కుమార్, గజ్జెల నగేశ్, ముఠా జయసింహ, శ్రీనివాస్రెడ్డి, ప్రదీప్రెడ్డి తదితరులు అక్కడకు చేరుకున్నారు. వారికి వ్యతిరేకంగా బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీనికి కొందరు నిరుద్యోగులు కూడా తోడయ్యారు. బీఆర్ఎస్ శ్రేణులు కూడా బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశాయి. ఈ క్రమంలో ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరినొకరు తోసుకున్నారు. దీంతో అక్కడ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ నేతలను, బండి సంజయ్ ను పోలీసులు వాహనాల్లోకి బలవంతంగా ఎక్కించి అక్కడి నుంచి తరలించారు. కొద్దిసేపు అక్కడ ఏం జరుగుతుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. బండి సంజయ్ ను తీసుకెళ్లిన పోలీసులు ఆయన్ను నాంపల్లిలోగల బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వదిలారు.

**తెలంగాణలో రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర : కేంద్ర మంత్రి బండి సంజయ్**

తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర జరుగుతున్నదనీ, జీవో 29 దీనికి ఓ సంకేతం అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. శనివారం హైదరాబాద్లో నిరుద్యోగుల ర్యాలీ సందర్భంగా, బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వేర్వేరుగా ఆయన మీడియాతో మాట్లాడారు. సోనియా జన్మదినం నిరుద్యోగుల బలిదినం కాబోతున్నదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి గ్రూపు–1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా రిజర్వేషన్లపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. నిరుద్యోగ ర్యాలీలో విధ్వంసం సృష్టించేందుకు బీఆర్ఎస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. తాను పేపర్ లీకేజీ చేసినట్టు ఫ్యామిలీతో కలిసి ప్రమాణం చేసే దమ్ము ఉందా? అని కేటీఆర్ను ప్రశ్నించారు. డ్రగ్స్ తీసుకుని చీకటి దందాలు చేసిన చరిత్ర కేటీఆర్ది అని దెప్పిపొడిచారు. తన జోలికొస్తే కేటీఆర్ చీకటి దందాలు బయటపెడతానని హెచ్చరించారు. కేటీఆర్ అహంకారం వల్లనే ఆ పార్టీ రాష్ట్రంలో ఈస్థితికి దిగజారిందన్నారు. కాంగ్రెస్తో కలిసి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు. ఫోన్ట్యాపింగ్, డ్రగ్స్, కాళేశ్వరం కేసులు మరుగున పడటానికి ఆ రెండు పార్టీల చీకటి రాజకీయాలే కారణమని ఆరోపించారు. జేసీబీ పెట్టి లేపినా తెలంగాణలో బీఆర్ఎస్ పైకి లేచే పరిస్థితి లేదన్నారు. అరెస్టు చేసిన బీజేపీ కార్యకర్తలను, నిరుద్యోగులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల బాధను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ర్యాలీ చేస్తే అడ్డుకోవడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో అశోక్నగర్ వచ్చిన రాహుల్గాంధీ, సీఎం రేవంత్రెడ్డి ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. జీవో 29 ఎత్తేయాలని కోరితే హాస్టళ్లలో పోలీసులు చొరబడి విద్యార్థులను కొట్టడమేంటి? గర్భిణులను కూడా వదలకపోవడమేంటి? అని నిలదీశారు. తనను అరెస్టు చేసే దమ్ము ఎవరికుంది? అని అన్నారు.

## జీవో 29 వెనక రిజర్వేషన్ల రద్దు కుట్ర

(మొదటి తరువాయి)

నేపథ్యంలో శనివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకే మోదీ ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చింది. జీవో 29 వల్ల అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందనేది వాస్తవం. గ్రూప్–1 రద్దు చేయాలని ఎవరూ అడగట్లేదు, వాయిదా వేయాలని మాత్రమే కోరుతున్నారు. భారాస ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోంది. పరీక్ష పూర్తయిన తర్వాత కోర్టు రద్దు చేస్తుందనే భయం అభ్యర్థుల్లో ఉంది. సోనియాగాంధీ జన్మదినం రోజున ఇంకా ఎంతమందిని బలి తీసుకుంటారో తెలియదు. గ్రూప్–1 అభ్యర్థులపై రోజూ లాఠీఛార్జి జరుగుతోంది. వారిది న్యాయమైన డిమాండ్. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలి. సమస్యను పరిష్కరించేందుకు ఆలోచించాలి కానీ, ప్రభుత్వం మొండిపట్టుతో వ్యవహరించడం మంచికాదు. నిరుద్యోగుల ఆందోళనపై భారాస పెద్ద కుట్ర చేసింది. మా ర్యాలీలో చొరబడి విధ్వంసాలకు పాల్పడాలని చూస్తే నిరుద్యోగ యువత అడ్డుకున్నారు. మా పార్టీ కార్యకర్తలతో గొడవకు దిగారు' అని బండి సంజయ్ వివరించారు.

## దేశ భవిష్యత్‌ను నిర్ణయించే మహా ఎన్నికలు

(మొదటి తరువాయి)

సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ పేర్కొన్నారు. తమ పార్టీకి బలమున్న కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించామని తెలిపారు. మహారాష్ట్రలోని ధూలే నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థిగా ఇర్షాద్ జహాగీర్దార్ను ప్రకటిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర భవిష్యత్తును మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును కూడా నిర్ణయిస్తాయని ఆయన అన్నారు. ధూలే నగరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ భాజపాపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో పార్టీలను విభజించి.. అధికారాన్ని దొంగిలించిందని అఖిలేష్ దుయ్యబట్టారు. అసెంబ్లీకి విద్యావంతులైన ఎమ్మెల్యేలను పంపడం ప్రజల బాధ్యత అని పేర్కొన్నారు. 'మహారాష్ట్ర ఎన్నికలు దేశ రాజకీయాలను మార్చగలవు. ఇవి చారిత్రకమైనవి. ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఉండదు. దీంతో దిల్లీలోని కేంద్ర ప్రభుత్వం కూడా కూలిపోతుంది. అన్ని విషయాలకు బుల్డోజర్లను పంపే ఉత్తర్ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు' అని అఖిలేష్ జోస్యం చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాను, దాని మిత్రపక్షాలను ఓడించి.. తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు.

## గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు

(మొదటి తరువాయి)

నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు ఆదేశాల ప్రకారమే పరీక్షలకు జరుగుతాయని, నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలుంటే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని చెప్పారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంయమనం పాటించాలని కోరారు. సికింద్రాబాద్ ఘటనపైనా ఆందోళనలు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో అక్టోబరు 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు డీజీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందికి నివాళులర్పిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని, తెలంగాణకు చెందిన ఓ పోలీసు అధికారి కూడా అమరులయ్యారని తెలిపారు.

## కేటీఆర్, హరీష్‌లు బుద్ది వుంటే మాట్లాడుతున్నారా?

(మొదటి తరువాయి)

విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... కాళేశ్వరం, మిషన్ కాకతీయ, భగీరథ ఇంకా ఏవో పేర్లు చెప్పి 7 లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. 'మాకు పదేళ్ల కింద 25 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే సమస్య పరిష్కారం అయ్యేది? వాడు తలకాయ ఉండి మాట్లాడుతున్నారా. వంద అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చారు. అరె పిచ్చి కేటీఆర్.. చేసేదే చెప్పాము. మీలాగా అమలు కానీ హామీలు ఇవ్వలేదు. ఎంత కష్టం అయినా నెల మొదటి రోజే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. కేటీఆర్, హరీష్కు ఏం పుట్టింది మీకు రాజకీయాలు వస్తాయా.. అసెంబ్లీ, పార్లమెంట్ లో ఓడిపోయిన బీఆర్ఎస్ వాళ్ళు వేరే దేశానికి వెళ్లి బ్రతుకుతారు అనుకున్నా.. కానీ సిగ్గు లేకుండా రోడ్ల మీద తిరుగుతున్నారు' అంటూ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. నల్గొండలో అనారోగ్యం బారిన పడిన వారు చాలా మంది ఉన్నారని.. ఎన్నో వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎస్టీపీలతో సమస్య పరిష్కారం కాదని.. స్వచ్ఛమైన నీరు ఇవ్వాలని మంత్రి తెలిపారు. ఫ్లోరైడ్ కు శాశ్వత పరిష్కారం ఎస్ఎల్బీసీ అని తెలిపారు. ఎస్ఎల్బీసీ, మూసీ శుద్ధీకరణ విషయంలో ముఖ్యమంత్రిని అభినందుస్తున్నట్లు తెలిపారు. ఒక వైపు ఎ÷–లోరైడ్, మరోవైపు కోటిన్నర మంది వాడిన నీరు నల్గొండలో పారుతోందన్నారు. గత ప్రభుత్వం ఎస్ఎల్బీసీలో 5 వేల కోట్లు దోచుకుతిన్నారని మండిపడ్డారు. కేసీఆర్ కొడుకు అంటే గుర్తు పడతారు కానీ.. కేటీఆర్ అంటే ఎవరూ గుర్తు పట్టరంటూ వ్యాఖ్యలు చేశారు.

## జీవో 29తో ఆ తరగతులకు అన్యాయం

(మొదటి తరువాయి)

రేవంత్ సర్కార్ తూట్లు పొడుస్తోందని ఆరోపించారు. సిద్దిపేటలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ హయాంలో జీఓ 55 అమలు చేశామని, ఈ ప్రభుత్వం జీవో 29 తెచ్చిందని, ఈ జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం జరుగుతుందన్నారు. మెరిట్లో ఉద్యోగాలు పొందిన రిజర్వుడు అభ్యర్థులను వారి రిజర్వేషన్లో చూపించడం వల్ల వారికి అన్యాయం జరుగుతుందన్నారు. తమకు న్యాయం చేయాలని విద్యార్థులు నిరసనలు వ్యక్తం చేస్తుంటే నిరుద్యోగ యువతపై కాంగ్రెస్ ప్రభుత్వం దాడులు చేయిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత సామాజిక తరగతికి చెందిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించానని, విక్రమార్క దీనిని పరిశీలిస్తానని చెప్పారని, కానీ ఇప్పటికీ పరిశీలించలేదని అన్నారు. కాంగ్రెస్లో ఉన్న దళిత, బలహీన, మైనార్టీ తరగతుల ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రజాప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని నిలదీయాలని సూచించారు.

# 22 న చలో కలెక్టరేట్ ను విజయవంతం చేయాలి

**-ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ ఇవ్వాలని లేకుంటే ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తాం**

**-పల్లగొర్ల మోదీ రాందేవ్**



**తరంగాలు ప్రతినిధి/భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి ఎస్సీ ఎస్టీ బిసి ఈబీసీ మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి 7,000 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి.బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణన్న పిలుపుమేరకు ఈనెల 22 వ తేదీన చలో కలెక్టరేట్ ఆర్డీవో, ఎమ్మార్వో ఆఫీస్ల ముట్టడిలను విజయవంతం చేయాలి భువనగిరి టౌన్ లో విద్యార్థులతో కలిసి కరపత్రం విడుదల చేశారు.ముఖ్య నాయకులుగా బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన సురేష్, శక్తి మిషన్ వ్యవస్థాపకులు కద్తాల శ్రీనివాస్ సమావేశం ఉద్దేశించి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని 22వ తేదీన కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి స్కైవర్లు ఫ్లైఓవర్లు కట్టడానికి ఎంఎల్ఏ ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కోనడని డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు స్కాలర్షిప్ల డబ్బులు ఇవ్వడానికి ఉండవా మూసిల మురికి తీయడానికి లక్ష 50 వేల కోట్లు ఉంటాయి భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు ఎందుకంటే అవిటి మీద కమిషన్లు వస్తాయి విద్యార్థుల మీద కమిషన్లురావు 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది ఈ ప్రభుత్వం వైయస్సార్ ముఖ్యమంత్రి హయాం 2008లో ఆర్ కృష్ణన్న అమర నిరాహార దీక్ష చేసి పేద విద్యార్థులకు పూర్తి ఫీజులు ప్రభుత్వమే భరించే విధంగారియంబర్స్మెంట్ పెట్టిస్తే ఈ ప్రభుత్వం తుంగలోకి దక్కింది వెంటనే 2008 జీవో ప్రకారం ప్రభుత్వమే పూర్తిఫీజులను భరించాలి ఇంటర్ చదివే విద్యార్థులకు రియంబర్స్మెంట్ 1800 నుంచి 15 వేలకు పెంచాలి దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి విదేశీ విద్య స్కాలర్షిప్ ఇవ్వాలి హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 1100 నుండి 3,000 కు పెంచాలి, స్కాలర్షిప్లు 5000 నుంచి 20 వేలకు పెంచాలి గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలి అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకుల ఏర్పాటు చేయాలి, కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతోపాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి లేని యెడల ప్రభుత్వాన్ని అటుడికించి ధర్నాలు రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దానం చేస్తాం అని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన సురేష్, శక్తి మిషన్ వ్యవస్థాపకులు కడతాల శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, సతీష్,సిద్దు, నవీన్,లోకేష్,శివ,నితీష్ శిరీష మానస నివేదిత మహేందర్ పి.శివ,ఆకాష్ హరీష్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణా కేంద్రానికి చెందిన గుంజ చిన్న నరసింహ అకస్మాత్తుగా మరణించారని సమాచారం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యులకి ఫోన్ చేసి వారిని పరామర్శించినా ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి వారి టీం ని పంపించి ఆకుటుంబ సభ్యులకి వారి యొక్క కుమారుడికి గుంజ రాంబాబుకి ఏ జే ఆర్ సేవ ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో వారి దశదినకర్మ కు 5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వలిగొండ గ్రామ ప్రజలు ఏ జే ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మల నరసయ్య సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన గొడుగు లక్ష్మయ్య శనివారం మరణించడం జరిగినది,వారి కుటుంబాన్ని తుమ్మల నరసయ్య సేవాసమితి వారు పరామర్శించి ఆ యొక్క కుటుంబానికి 5,000/ రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు కసరబోయిన లింగయ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య మాజీ సర్పంచ్ చెమ్మయ్య వలిగొండ మండల కార్యదర్శ యాదయ్య కాంగ్రెస్ నాయకులు బండి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండారు మైపాల్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఆవులసత్యనారాయణ హై స్కూల్ చైర్మన్ జినుకల మల్లేశా ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ ఆవుల అంజయ్య తుమ్మల నరసయ్య సేవా సమితి ప్రధాన కార్యదర్శి పిట్టల సుధాకర్ బత్తి వెంకటేశం మీసాల మచ్చి కాంగ్రెస్ నాయకులు కసర బోయిన నరసింహ వేముల ఎట్టయ్య ఎరుపుల స్వామి సత్తయ్య అబ్బాయి రాజు యాట రమేష్ నరాల మహేష్ జక్కుల లక్ష్మయ్య జిలకర బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా మృతిచెందిన ఏబుల్ డానియల్

**-నివాళులు అర్పించిన ఆలేరు కాంగ్రెసు పార్టీ నాయకులు**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎమ్మెస్ విజయ్ కుమార్ అల్లుడు గురువారం రోజున హైదరాబాదులో ఏబుల్ డానియల్ అకస్మాత్తుగా మరణించడం జరిగినది. ఈ విషయం తెలిసిన వెంటనే ఆలేరు పట్టణ కాంగ్రెస్ నాయకులు విజయకుమార్ నివాసానికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ ఎజాస్ ,ఒకటవ వార్డు కౌన్సిలర్ చింతల ఫణి సునీత శ్రీనివాసరెడ్డి, ఆలేరు మాజీ సర్పంచ్ కందగట్ల నిర్మల నరేందర్, ఎగిడి శ్రీశైల, ద్వారపు శంకర్, వల్లెపు ఉప్పలయ్య , కౌన్సిలర్ సంఘ భూపతి, జట్ట సిద్దులు, రాజశేఖర్, ఎండి బాబా, దోనకొండ కృష్ణ, మెరుగు శ్రీధర్, కర్రె అజయ్, పేరపు రాములు, ఎం విద్యాసాగర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నిధులు ఉన్న అభివృద్ధికి నోచుకోలేని ఆలేరు

**-ఆలేరు మున్సిపల్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి**

**-మాజీ ప్రభుత్వ విప్,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని మున్సిపల్ భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆలేరులోని గెస్ట్ హౌస్ లో విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో మాజీ మంత్రి కేటీఆర్ తోని పోరాటం చేసి ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం స్పెషల్ ఫండ్స్ కింద టీ యు ఎఫ్ ఐ డి ద్వారా 15 కోట్లు కేటాయించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ 15 కోట్లలో మూడు కోట్లు మున్సిపల్ భవన నిర్మాణానికి, పాల కేంద్రం నుండి దుర్గమ్మ గుడి వరకు సిసి రోడ్ నిర్మాణానికి మూడు కోట్లు, పట్టణ కేంద్రంలో డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం 9 కోట్లు, మొత్తం 15 కోట్లు విడుదల చేయడం జరిగిందని ఆమె తెలిపారు. మోయలేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ శంకుస్థాపన చేసిన మున్సిపల్ భవనాన్ని నిర్మాణం చేయలేక ఆపివేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆలేరుకు నిధులు తీసుకొచ్చినా కానీ నిర్మాణాన్ని ఎందుకు ఆపారో చెప్పాలని ఆమె ప్రశ్నించారు?. నిధులు ఉన్న అభివృద్ధి పనులను చేయకపోవడం స్థానిక ఎమ్మెల్యే పనితీరుపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు.

# జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి


**-టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయంలో టీ జే యూ మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు లో జర్నలిస్ట్ నిట్ట సుదర్శన్ పై జరిగిన దాడిని టీ జే యూ మండల కమిటీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండించారు . జర్నలిస్ట్ సుదర్శన్ పై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు . జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తేవాలని వారిని కోరారు . ఈ కార్యక్రమంలో టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మండల కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల మహిళా కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

# మిట్ట లక్ష్మీ భౌతికాయానికి నివాళులు అర్పించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే

**-గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లిలో మిట్ట వెంకటయ్య తల్లి మిట్ట లక్ష్మి శుక్రవారం సాయంత్రం మరణించారు. వారి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. వారితోపాటు మండల బి.ఆర్.ఎస్ పార్టీ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, చోల్లేరు మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, గౌరవపల్లి మాజీ సర్పంచ్ సత్యనారాయణ, పల్లపాడు బాలయ్య, చీక శీను, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# రాజహీర్ పార్థివదేహానికి నివాళులు అర్పించిన ఆలేరు పట్టణ అధ్యక్షుడు ఏజాస్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పాము అనిత మామ గారైన పాము రాజహీర్ స్వర్గస్తులైనారు. వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ ఏజాస్, 1వ వార్డు కౌన్సిలర్ చింతలఫని శ్రీనివాస్ రెడ్డి , ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లెల శ్రీకాంత్ , 6వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు జెట్ట సిద్దులు, ద్వారపు శంకర్, చిక్క శ్రావణ్, ఆలేటి అనిల్ , మెరుగు శ్రీధర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రస్థాయి పోటీలకు జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి విద్యార్థిని ఎంపిక

**తరంగాలు/పర్వతగిరి:**
శుక్రవారం జరిగిన బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ వరంగల్ లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవ్-24 పోటీల్లో స్టోరీ టెల్లింగ్ విభాగంలో జడ్పిహెచ్ఎస్ విద్యార్థిని భూక్య హారిక జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థిని భూక్య హారికను,గైడ్ టీచర్లు డాక్టర్ మడత భాస్కర్,రాధాకృష్ణకుమారిలను అభినందించారు.



## పిడుగుపాటుతో నష్టపోయిన బాధితులను పరామర్శించిన..

**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్ నందు పిడుగుపాటుతో నష్టపోయిన బాధితులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పర్యటించి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధితుల ఇళ్ళు సందర్శించి వారి బాధలను నిశితంగా పరిశీలించారు. బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని ధైర్యం చెప్పిన లక్ష్మారెడ్డి, వెంటనే తగిన నష్టపరిహారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం బాధితుల కోసం అన్ని చర్యలు తీసుకుంటుందని, వారికి నష్టపరిహారం మరియు తగిన సహాయం అందించడానికి నేను వ్యక్తిగతంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొని బాధితులకు తమ సంఘీభావం తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి రైతు బరోసా ఇవ్వాలి

**-సిపియం మండల మహాసభలో జిల్లా కార్యదర్శి యండి జహంగీర్**




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని , తెలంగాణలో ఉన్న కోటి యాభైమూడు వేల ఎకరాల సాగుకు నేటికి రైతు బరోసా (రైతుబంధు) అందలేదని తక్షణమే రైతు బరోసా ఇవ్వాలని సిపియం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల సిపియం ఎనిమిదవ మహాసభ స్థానిక ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాలులోని అమరవీరుల నగర్ లో జరిగింది. మహాసభకు ముందు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎండీ జహంగిర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రాష్ట్రంలో 11,475 వేల కోట్ల రూపాయలు రైతు బరోసా ఇవ్వాల్సి ఉన్నదని డిమాండ్ చేశారు. వర్ష కాలంలో రైతులు పండించిన పంటను తక్షణమే కొనుగోలు చేయాలని వెంటనే ధాన్యం కొనుగోలు సెంటర్ లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ మండలంలోని బునదిగాని కాలువ , భీమలింగం కాలువల పనులు వేగవంతం చేయాలనీ డిమాండ్ చేశారు. బునాదిగాని కాలువ పనులకోసం 266 కోట్ల బడ్జెట్ కేటాయించడం అభినదనీయం అని కానీ కాలాయపన చేయకుండా వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో సిపియం జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ళ యాదిరెడ్డి , మండల కార్యదర్శి వేముల భిక్షం , నాయకులు రచ్చ గోవర్దన్ ,గోపాల్రెడ్డి ,గుణమోని స్వామి , రాచమల్ల సత్తయ్య , తుమ్మల సత్యనారాయణ రెడ్డి , తుమ్మలగూడెం యాదయ్య , మల్లెల శ్రీశైలం, భాషబోయిన బుగ్గయ్య ,నాయిని రామిరెడ్డి , చెరకు మల్లేశం , మరిపెల్లి మల్లయ్య , భిక్షపతి , భారతమ్మ , నర్సమ్మ , రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి దినపత్రిక ఎడిటర్ వర్ధేల్లి మురళి పై కేసు పెట్టడం దుర్మార్గమైన చర్య

**-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం..**

**-బీసీ నేత లింగంగౌడ్**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
సాక్షి దినపత్రిక ఎడిటర్ వర్ధేల్లి మురళిపై ఏపీ ప్రభుత్వం అక్రమంగా కేసు బనాయించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిసుందని రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో వరద సహాయక చర్యల్లో జరిగిన అవినీతిని ఎండగట్టినందుకు సాక్షి దినపత్రిక ఎడిటర్ వర్దల్లి మురళి పై కేసు నమోదు చేయడం విచిత్రంగా ఉందన్నారు ఆ యొక్క వార్తా కథనంపై ఏపీ ప్రభుత్వానికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే వివరణ



ఇవ్వాలని లేదా వివరణ కోరవచ్చని లేదా ప్రెస్ కౌన్సిల్ కు పిర్యాదు చేయాలి గాని అలా గాక పోలీస్ కేసు పెట్టడం మరియు వేధించడం బాగాలేదన్నారు. అలా గాక పోలీస్ కేసు పెట్టడం వెనుక ప్రభుత్వ ఉద్దేశం



ప్రశ్నించే గొంతులను, జర్నలిస్టు మరియు మీడియాను వేధించడమే అవుతుందన్నారు. ఎడిటర్ పై నమోదు చేసిన కేసును వేంటనే విరమించుకోవాలని లింగంగౌడ్ డిమాండ్ చేశారు.

## శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో సీఐ కి సన్మానం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లోని శివాజీ యువజన మండలి సభ్యులు ఆత్మకూరు(ఎం)సీఐ సోలోమాన్ రాజ్ ను శివాజీ యువజన మండలి అధ్యక్షులు కోరే మల్లేశం కురుమ సన్మానించడం జరిగింది. సీఐ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలి, అలాగే స్వచ్ఛంధ కార్యక్రమాలు చెయ్యాలి, ముఖ్యంగా మత్తు ప్రదార్ధాలకు దూరంగా ఉండాలి. ముందు తరాలకు బంగారు బాట వెయ్యాలి ఆని యువత తలుచుకుంటే ఏదైనా సాధిస్తారు ఆని సలహాలు సూచనలు చెయ్యడం జరిగింది . ఈ కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి మజ్జిగ నరేష్, సభ్యులు దీగోజు శ్రీనివాస్ చారి, రాగటి సత్యనారాయణ, బండ శివాజీ, మురరిశెట్టి సందీప్, మల్గ క్రాంతి, పంజాల రాజు, తొండల అనిల్, లొడి మహేష్ ,లోడీ ప్రదీప్, లోడి మణికంఠ, ఉగ్గే ప్రమోద్, పలువురు యువజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల అభివృద్ధి కమిటీలను గ్రామ సభల ద్వారానే ఎంపిక చేయాలి

**-అన్ని రాజకీయ పార్టీలకు కమిటీలు అవకాశం కల్పించాలి**

**-ఏఐవైఎఫ్**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జితేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఏవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ లు,సంయుక్తంగా మాట్లాడుతూ జీవో నెంబర్ 33 ఇందిరమ్మ ఇంటి నిర్మాణ కమిటీలు వేయాలని ప్రభుత్వం ప్రకటించింది. కానీ వాటిని గ్రామాలలో కాంగ్రెస్ కమిటీలు గా వేస్తున్నారు. గత ప్రభుత్వాలు



కూడా ఇదే పద్ధతిలో కొనసాగినందున పూర్తిగా విఫల మయ్యాయని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులుగ్రామసభల ద్వారానే ఇందిరమ్మ ఇంటి నిర్మాణ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల తోపాటు విద్యావంతులకు కూడా అవకాశం కల్పించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో ప్రత్యేక అధికారులు వెంటనే గ్రామాలను సందర్శించాలి గ్రామాలలో ప్రధానంగా వీధిలైట్లు,అకాల వర్షాల కారణంగా బజార్లు నీటి గుంతల మయమయి దోమలు ఈగలతో గ్రామాలలో ప్రజలకు వైరల్ విష జ్వరాలువెదజల్లుతున్నాయి వెంటనే బ్లీచింగ్ పౌడర్,దోమల మందు,గడ్డి మందులు పిచికారి చేయించాలి ప్రధానంగా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం లేదు ప్రజా సమస్యలు గాలికి వదిలేసినట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వీటన్నిటిని యుద్ధ ప్రాతిపదికన సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చిందు యక్షగాన కళాకారులను విస్మసించిన ప్రభుత్వం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని జె ఎస్ ఏ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో చిందు యక్షగాన కళాకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంతరించిపోతున్న చిందు యక్షగాన కళను కాపాడాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నారా చంద్రబాబు నాయుడు అలాగే వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో యక్షగాన కళలకు పెద్దపీట వేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత బతుకులు మారుతాయి అని ఆశతో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కళాకారులకు నిరాశే మిగిలింది. తాతల కాలం నుండి కళలేనమ్ముకొని జీవిస్తున్న యక్షగాన కాళలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తుంది. వ్యవసాయం చేసుకోవడానికి భూమి లేదు. ఉండడానికి ఇండ్లు కూడా సరిగ్గా లేవు. ఉద్యోగాలు లేవు. రిజర్వేషన్ లో గుర్తింపు లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమగ్ర సర్వే చేయించి సరైన నిర్ణయం తీసుకొని సముశిత స్థానం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గడ్డం రామ నరసయ్య, ఉపాధ్యక్షులుగా గడ్డం ధనంజయ్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం నాగరాజు, గౌరవ అధ్యక్షులుగా గడ్డం రాజలింగం, వెంకటయ్య, చంద్రమౌళి, నరేందర్, శ్యామసుందర్, రాంబాబు, నరేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శనం, యాదగిరి, స్వామి, వెంకటాద్రి, ముత్తిలింగం, నాగభూషణం రాములు, సుధాకర్,వెంకట రాములు, శ్రీనివాస్,బిక్షపతి, చక్రపాణి, నరేష్,నాగేష్,గణేష్, మహేష్, ప్రవీణ్,రమేష్, అమరేందర్, మోహన్ బాబు, సాయికుమార్, శౌరి, తదితరులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే మనిషి మహెూన్నత వ్యక్తి అవుతాడు

**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :**
మండలం లోని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన సమావేశంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయ ప్రకాశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర అభ్యసనం ద్వారానే ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ తన తండ్రి పేరు మీద స్థాపించిన సొసైటీ ద్వారా సూరయ్య గారు చేస్తున్న సామాజిక సేవమహత్తరమైనదన్నారు.



పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు దామెర ఉపేందర్ మహరాజ్ మాట్లాడుతూ సూరయ్య తాను కలిసి ఒకే పాఠశాలలో గతంలో కలిసి పని చేశామని,ఆ మిత్రత్వంతో అడగానే సుమారు ఆరు వేల రూపాయల విలువైన పుస్తకాలను పాఠశాల పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అందించడం ముదావహం అన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ఎపీసీ చైర్ పర్సన్ రాపర్తి రమ,ఉపాధ్యాయులు పసునూరి కవిత,కడారి వసంత,గాదె వెంకట స్వామి,వెంగల జితేందర్,మోదుగ వనజాత,దీకొండ మాధవి,ప్రశాంత,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతీ రైతుకు పట్టాలు అందజేస్తాము..





**-ఎమ్మెల్యే -బి ఎల్ ఆర్**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
అడవిదేవుల పల్లి మండలం ప్రజా సమస్యలపై ప్రజా పాలనలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ అడవిదేవులపల్లి మండలంలోని రైతు వేదిక నందు అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్ని విభాగాల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుంచి ప్రతీ రోజు మండలంలోని ఏదో ఒక గ్రామ పంచాయితీ కార్యాలయాలలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తాము .అధికారులు లేకపోతే తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలి అని అన్నారు. రైతుల సమస్యలు ఏది ఉన్నా తక్షణమే పరిష్కారం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు తమ సమస్యలకు, పంచాయతీ కార్యాలయంలోనో లేక మండల కార్యాలయంలో పరిష్కారం జరగాలి గానీ వారు క్యాంప్ కార్యాలయం వరకు, జిల్లా కేంద్రం వరకు వెళ్ళే విధంగా వారిని ఇబ్బంది పెట్టకూడదు అని హెచ్చరించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మరియు మండల పార్టీ ప్రసిడెంట్ బాలు నాయక్ తో కలసి ప్రజలతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారి నుంచి ఫిర్యాదులు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు, రైతులు తమ సమస్యలు పరిష్కారం కోసం మిర్యాలగూడ పట్టణం వరకు దూర ప్రయాణాలు చేసి ఇబ్బంది పడుతున్నారు అలా వారికి ఇబ్బంది కలగకుండా అధికారులను వారి దగ్గరకి తీసుకొని రావాలని అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిందే ప్రజా సమస్యలపై ప్రజా పాలన కార్యక్రమం ఈ కార్యక్రమం ప్రతీ వారం ఆయా మండలాల అధికారుల సమక్షంలో కొనసాగుతుంది అని అన్నారు. అడవిదేవులపల్లి మండలాలలో అత్యధికంగా రైతులు భూమి పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారికి అందరికీ న్యాయం చేయాలని భూమాత పైలెట్ ప్రాజెక్టు ద్వారా సాగులో ఉన్న ప్రతీ రైతుకు పట్టాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే అడవీదేవులపల్లి మండలంలో రైతులను రాజుని చేసేందుకు నిర్వహిస్తున్న దున్నపోతుల గండి ప్రాజెక్టును కూడా అతి త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అనే విధంగా తమకి అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు...

## తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం



**తరంగాలు/పర్వతగిరి:**
అక్టోబర్ నెల మూడవ శనివారం రోజు జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో పేరెంట్ -టీచర్ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ విద్య దాని సంబంధిత కార్యకలాపాల ప్రయోజనాల కోసం ఉపకార వేతనాలు,ఉన్నత విద్యాసంస్థలకు మరియు ఉద్యోగ నియామక సంస్థలకు ఏపిఏఏఆర్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రి)ఐడి కార్డును ప్రతి విద్యార్థి కలిగి ఉండాలని దానికి తల్లిదండ్రులు అంగీకారం తెలపాలని కోరారు.ఈ సమావేశంలో 20 మంది తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కళా ఉత్సవాల పోటీకి ఎంపికైన కొంకపాక గ్రామ విద్యార్థి వల్లందాసు రిత్విక్



**తరంగాలు/పర్వతగిరి:**
శుక్రవారం రోజున బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్లో జరిగిన జిల్లా స్థాయి కళా ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కొంకపాక మండలం పర్వతగిరి విద్యార్థి వల్లందాస్ రిత్విక్ ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ విభాగంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని,రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అల్లం దాస్ బిక్షపతి,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని మరియు గైడ్ టీచర్ సిహెచ్ కృష్ణమూర్తిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.త్వరలో రాష్ట్రస్థాయిలో జరగనున్న పోటీలలో పాల్గొని అక్కడ కూడా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎల్ లింగమూర్తి,వి వెంకట రాం నర్సయ్య,డి విశ్వనాథం,ఎం రఘు ప్రసాద్,ఎం డి మహబూబ్ బాషా,లలిత,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నిత్యావసర వస్తువులు బహుకరించిన పద్మావతి,సుధాకర్ రావు



**తరంగాలు/పర్వతగిరి:**
కొంకపాక ప్రాథమిక పాఠశాల కు కొంకపాక వాస్తవ్యులు పేరాల పద్మావతి సుధాకర్ రావు పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్,బెడ్జి,వాటర్ బాటిల్స్, నోటుబుక్స్, చైర్స్ బహుకరణ చేయడం జరిగింది. ఈ సమావేశము నందు పర్వతగిరి ఎంఈఓ గాయప్ లింగారెడ్డి పాల్గొని గ్రామంలోని తల్లిదండ్రులందరూ కూడా పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ సమావేశము నందు కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాల్గొని విద్యార్థులను ఫోన్నుండి దూరంగా ఉంచాల్సిందిగా కోరారు.అదేవిధంగా గ్రామ మాజీ ఎంపీటీసీ మోహన్ రావు,పాఠశాల హెడ్ మాస్టర్ కె వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయ బృందం పి మల్లికార్జున్,కే రాజ్ కుమార్,జి అనిత పాల్గొన్నారు.

## జక్కలొద్ది గుడిసె వాసులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తాము





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండల్ కేంద్రం లో జక్కలొద్ది శివారులో గల రామ సురేందర్ నగర్ గ్రామంలో వర్ధన్నపేట శాసనసభ్యులు పేదల నాయకుడు కే ఆర్ నాగరాజు విచ్చేసి నాలుగు సంవత్సరాల నుండి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేద ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు కల్పించి అందరికి ఇందిరమ్మ పతకం క్రింద అందరికి ఇండ్లు కట్టిస్తామని ప్రజల సమక్షంలో ఎమ్మెల్యే చెప్పడం జరిగింది పేద ప్రజల కళ్ళలో ఆనంద బాష్పాలు వెదజల్లాయి.అనంతరం గ్రామ అధ్యక్షులు రామ సందీప్ ఉపాధ్యక్షులు గజ్జ చందు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి ఎవరు పట్టించుకోకున్న నేను ఉన్నాను అని పేద ప్రజల కోసం వచ్చి సమస్యలు తెలుసుకొని అందరికి అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినందుకు ఎమ్మెల్యేకి జక్కలొద్ది గ్రామ కమిటీ తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రామ సురేందర్ నగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు లక్ష్మణ్,కోటేశ్వర్,గన్నరపు రాజేష్,కొత్తూరు రాజు, మొగుళ్ళ సునీల్,యాకుబ్ పాషా,ఉపేందర్,చేగొండ రాజు, వెంకటేశ్వర్లు,బొంత సంపత్, సౌరం కుమార్,కొంగర వంశీ, బుజ్జి,సింగారపు ప్రవీణ్,మైదం వినోద,ఉమ,స్థానిక మహిళలు గ్రామ ప్రజలు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళల హక్కుల పరిరక్షణ కై అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
భద్రాదికొత్తగూడెం జిల్లా అక్టోబర్ 21, 22, 23 తేదీలలో జరుగనున్న అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం 4వ రాష్ట్ర మహాసభలకు జయప్రదం కై, మిర్యాలగూడలో శనివారం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షురాలు పోలబోయిన వరలక్ష్మి ప్రసంగిస్తూ, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను, హత్యలను, హత్యాచారాలను అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు ఆపేందుకు సమాజం గట్టి ప్రతిస్పందన ఇవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. నాగమణి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును తక్షణమే ప్రవేశపెట్టాలని, మహిళల హక్కులను నిర్లక్ష్యం చేయడం దారుణమని పేర్కొన్నారు. ఆమె నిర్భయ చట్టం పకడబందిగా అమలు కావాలన్నదే మహిళల ప్రధాన ఆవశ్యకత అని స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవర్ధన, జిల్లా నాయకులు అరుణ, ఊర్మిళ, కౌసల్య, భాగ్యమ్మ, సంధ్య, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ భవనాలను కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ కు లేఖ సమర్పించిన సంఘ నాయకులు




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు మున్సిపల్ కమిషనర్ మిర్యాలగూడను కలసి, తమ సంఘాల కోసం నిర్మించిన భవనాలను వారికి కేటాయించాలని కోరుతూ లేఖ సమర్పించారు. గత రెండేళ్ల క్రితం మున్సిపల్ ఆఫీస్ సమీపంలో ఈ భవనాలు నిర్మించబడినా, వాటిని ఇప్పటివరకు కేటాయించకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.సంఘాల నాయకులు వస్కుల మట్టయ్య, తిరుమలగిరి అంజి తదితరులు పోతుగంటి కాశి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భవనాల కాంట్రాక్టర్ తన బిల్లులు రాలేదని, తాళాలు వేసుకుని భవనాలను బంద్ చేసి ఉంచిన విషయాన్ని ఎత్తిచూపారు. కులాల మధ్య వివక్షతను వ్యతిరేకిస్తూ, తాము తమ హక్కుల కోసం న్యాయం కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ధర్నా మాదిరిగా ఉండి, లేఖను మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు. వీరి ప్రధాన డిమాండ్ ఏమనగా, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలకు చెందిన భవనాలను వెంటనే వారికి కేటాయించి, గౌరవప్రదంగా వారి సేవలకు ఉపయోగపడేలా చూడాలని కోరుతున్నారు.

## జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం



**తరంగాలు/పర్వతగిరి:**
శనివారం రోజు భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా పర్వతగిరి మండల్ ఏనుగల్లు గ్రామంలో మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో సభ్యత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వన్నాల వెంకటరమణ,జిల్లా ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్ బాబు రావు రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు వినోద్, కుమార్,రామన్న,తౌర్రి లక్ష్మణ్, జాటోత్ రవి,వెంకటేష్, గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు నుండి కింద పడిన గీత కార్మికుడు చికిత్స పొందుతూ మృతి




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ పరిధి కిష్టాపురం గ్రామంలో పల్లా రాములు గీత కార్మికుడు గత కొన్ని రోజుల క్రితం ప్రమాద శాత్తు కాలు జారి తాటి చెట్టుపై నుండి కింద పడడం జరిగింది.నడుము,చేయి విరిగి పోవడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో అడ్మిన్ చేశారు. కొన్ని రోజుల నుండి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. నిరుపేద కుటుంబం అయినా గీత కార్మికుడు కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

## ఆటో డ్రైవర్స్ సమస్యలను పరిష్కరిస్తాం

**-ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా జై భీం ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటి,భువనగిరి రిజిస్టర్డు నెం.249/ 2023 యొక్క జెండా ఆవిష్కరణ హైదరాబాద్ చౌరస్తాలో నిర్వహించారు. జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిధిగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమారెడ్డి హాజరై సొసైటి జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమములో జై భీమ్ డ్రైవర్స్ సొసైటీ గౌరవ అధ్యక్షులు పోత్నక్ ప్రమోద్ కుమార్,మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,వైస్ చైర్మన్ మాయ దశరద,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,స్థానిక కౌన్సిలర్లు నాజీమ సలా ఉద్దీన్ 27వ వార్డు మరియు రత్నాపురం బలరాం, ఈరపాక నర్సింహా,జై భీమ్ ఆటో డ్రైవర్స్ సొసైటి అధ్యక్షులు గాయపాక పరమేశ్వర్, సొసైటి ఉపాధ్యక్షులు తూముకుంట వెంకటేశ్,ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి సంతోష్ కుమార్, సహాయ కార్యదర్శి కట్ల కిషన్,కోశాధి కారి పాదం రమేష్, మరియు భువనగిరి పట్టణ ప్రముఖ రాజకీయ నాయకులు, సొసైటిసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**-వినతిపత్రం అందించిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) నాయకులు**



**పినపాక/తరంగాలు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలంలో జర్నలిస్టుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జర్నలిస్ట్ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా నాయకత్వం పిలుపులో భాగంగా శనివారం మణుగూరు డివిజన్ అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మణుగూరు సబ్ డివిజనల్ కార్యాలయంలో డిఎస్పీ రవీందర్ రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లందు మండలం ఆదాబ్ హైదరాబాద్ దినపత్రికలో రిపోర్టర్ గా పనిచేస్తున్న నిట్టా సుదర్శన్ పై శుక్రవారం రాత్రి జరిగిన దాడిని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్) మణుగూరు డివిజన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఈ మధ్యకాలంలో జర్నలిస్టులు ఎటువంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న కావాలని కేసులు పెట్టె ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వార్తలు సేకరించేందుకు ఏ ప్రాంతానికి వెళ్లిన, అడ్డగోలుగా కేసులు పెట్టి కక్షపూరితంగా వ్యవహరిస్తూ ప్రశ్నించే గొంతుకును నొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి వారిపై పోలీసు వారు దృష్టి సారించి తొందరపడి కేసులు పెట్టకుండా విచారణ జరిపించి కేసులు నమోదు చేయాలని మాచర్ల శ్రీనివాస్ కోరారు. వర్కింగ్ జర్నలిస్టులపై ఎవరు దాడి చేయకుండా బెదిరింపులకు పాల్పడకుండా కఠిన శిక్షలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా నాయకులు కృష్ణ మోహన్, శ్రీహరి, కనుకు రమేష్, రామిరెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు దాసరి వెంకట్, నాయకులు మిట్టపల్లి శ్యామ్, రాజేంద్రప్రసాద్, ఉల్లి రామారావు, పులిపాటి పాపారావు, సత్యనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిఫ్ట్ ఫండ్ కు చేనేత రుణాలకు ముడి పెట్టవద్దు

**-రాష్ట్ర చేనేత యువజన నాయకులు గుర్రం నవీన్ నేత**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో రాష్ట్ర చేనేత యువజన నాయకులు గుర్రం నవీన్ నేత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. చేనేత కార్మికుల దుర్భర పరిస్థితులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ప్రభుత్వం స్పందించి వెంటనే 2017 నుండి ఉన్నటువంటి చేనేత కార్మికుల వ్యక్తిగత రుణాలు మరియు చేనేత సహకార సంఘాల క్యాష్ క్రెడిట్స్ మాఫీ చేయడం జరిగిందని వాటి మార్గ దర్శకాలు ఇంకా బ్యాంకులకు రావలసి ఉన్నదని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా చేనేత కార్మికులు త్రిఫ్ట్ ఫండ్ స్కీంలో తమ వంతు వాటా జమ చేసుకోవడం జరిగింది. వాటి కాలపరిమితి ఈ సెప్టెంబర్ తో ముగియడంతో అట్టి నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుండడంతో ఇదే అదనుగా భావించి బ్యాంక్ అధికారులు చేనేత కార్మికుల వ్యక్తి గత రుణాలను వారికి వచ్చే త్రిఫ్ట్ ఫండ్ నిధుల నుండి తీసుకుంటామని చెబుతున్నారని ఇది మంచి పద్ధతి కాదు అని దీనిని ప్రతి ఒక్క చేనేత కార్మికుడు ముక్త కంఠంతో ఖండించాలని కోరారు . రాష్ట్ర చేనేత కార్మికుల పక్షాన బ్యాంక్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నానని మీరు ఎవరి దగ్గర కూడా పాత బకాయిలను త్రిఫ్ట్ ఫండ్ లో నుంచి తీసుకోవద్దని కోరారు . రాష్ట్ర చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే స్పందించి బ్యాంక్ అధికారులతో మాట్లాడి చేనేత కార్మికుల త్రిఫ్ట డబ్బులు వారి చేతికి అందేటట్టు చేయాలని కోరారు . ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా ఉండాలని కోరారు . త్రిఫ్ట పథకాన్ని యధావిధిగా దీపావళి పండుగ రోజు నుంచి కొనసాగించేందుకు అధికారులకు ఆదేశాలు కూడ జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు .

## శరబ్ సంతోష్ కుమారుల ధోతి ఫంక్షన్ కి హాజరైన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ పరిధిలోని దొంతిరి సోమిరెడ్డి గార్డెన్ లో ఆలేరు బిఆర్ఎస్ పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి శరబ్ సంతోష్ కుమారుల ధోతి ఫంక్షన్ కి హాజరై శరబ్ సంతోష్ కుమారులను ఆశీర్వదించిన ఆలేరు నియోజకవర్గ తాజా మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.వీరితోపాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సుదర్శన్ పై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

**-ఆలేరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎం ఆర్ వో తిరుపతి రెడ్డికి వినతి పత్రం అందజేత**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఇల్లందులో జర్నలిస్టు నిట్ట సుదర్శన్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ ఖుర్షీద్ పాషా అన్నారు. శనివారం ఆలేరు లోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి, ఎం ఆర్ వో తిరుపతి రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి సమయంలో కాపు కాసి,విచక్షణ రహితంగా కొట్టారని,అతని పరిస్థితి విషమంగా ఉందన్నారు. ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించాలని,దోషులు ఎంతటి వారైనా వెంటనే అరెస్టు చేసి,చట్ట ప్రకారం శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పి మాధవ రెడ్డి,గుండు మధు,మహేందర్,ముల్లెక్కల రవి, కోరుటూరు ఉపేందర్ ,సిరిగిరి స్వామి, కూళ్ళ సిద్దులు, చింతకింది వెంకటేష్ తదితరులున్నారు.

# హాలో మాల చలో వరంగల్

**-ఉద్యోగ మాల ఆత్మీయ సభను విజయవంతం చేయండి**
**-వర్గీకరణను అడ్డుకోవడం మాలల కర్తవ్యం**
**-టిడీపి,బిజెపిలకు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుంది**
**-డా”పసుల రాంమూర్తి**




**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
మాలమహానాడు ముఖ్య నాయకుల సమావేశం హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం కె ఎల్ ఎన్ కన్వీన్షన్ హలులో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మన్నె కరుణాకర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం నకు ముఖ్య అతిధిగా జాతీయ అధ్యక్షులు డా”పసుల రాంమూర్తి హాజరు అయి ప్రసంగించారు 20వ తేదీన ఉమ్మడి వరంగల్ జిల్లా హాసనపర్తి మండలం కే ఎల్ ఎన్ పంక్షన్ హాలులో జరుగు మాల ఉద్యోగ ఆత్మీయ సభను విజయవంతం చేయండి అని పిలుపు ఇచ్చారు వర్గీకరణ ను అడ్డుకోవడం మాలల కర్తవ్యం అని అన్నారు.టిడీపి,బీజేపీ లకు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుంది అన్నారు. మాల మాల ఉప కులాల యువకులు విద్యార్థులు మహిళలు అధిక సంఖ్య లో హాజరు అయి విజవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో బందెల రాజేష్, ఖన్నా,పప్పుల రమేష్,మన్నె కరుణాకర్, కారు శ్రీపాల్,మొగ్గం లింగమూర్తి, సుధామళ్ళ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆక్సిడెంట్ అయిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి





**తరంగాలు/పర్వతగిరి:**
ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మల్యాల దేవేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన తమ్ముడు మృతుడు మల్యాల రవి 42 సంవత్సరాలు తొర్రూరు ఆర్టీసీ డిపో నందు మెకానిక్ గా పని చేస్తున్నారు.తేదీ 12-10-2024 రోజు ఉదయం డ్యూటీ ముగించుకొని తన మోటార్ సైకిల్ పై ఇంటికి వస్తుండగా పర్వతగిరి హెచ్.పీ పెట్రోల్ పంప్ వద్ద మరొక మోటార్ సైకిల్ తో ఆక్సిడెంట్ కావడం వలన తలకి దెబ్బ తగలగా ఎంజీఎం హాస్పిటల్ కు అక్కడి నుండి అజర హాస్పిటల్కు అక్కడి నుండి నిమ్స్ హైదరాబాద్ హాస్పిటల్ కు తరలించారు.శనివారం రోజు చికిత్స పొందుతూ చనిపోయారు.ఇట్టి విషయంపై పర్వతగిరి పోలీస్ మృతుని అన్న మల్యాల దేవేందర్ ఇచ్చిన ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

## సహజ యోగ ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం సహజయోగ ధ్యానాన్ని నిర్వహించామని అదే తరహాలో ఆదివారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు పరమ పూజ్య మాతాజీ నిర్మల దేవి అనుగ్రహంతో సహజ యోగ ధ్యాన కేంద్రం వారిచే యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమం ద్వారా అందరికీ సంపూర్ణ ఆరోగ్యం మానసిక ప్రశాంతత పొందడానికి ఇట్టి కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు. ఇటువంటి మహా సదా అవకాశాన్ని అందరూ సద్వినియోగపరుచుకోవాలని సత్యాన్వేషకులు మండల ప్రజలకు వారు తెలియపరిచారు.

## పిడుగుపాటుతో మహిళ మృతి



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలంలో కోరుకొండ పల్లి శివారు మేఘ్య తండా లో శనివారం మధ్యాహ్నం భారీ వర్షంతో పాటు పిడుగులు పడ్డాయి పత్తి చేనులో పనిచేస్తున్న లకావత్ మౌనిక(23) పిడుగు పడింది దీంతో స్పృహ తప్పడంతో ఆసుపత్రికి తరలించే క్రమంలో మృతి చెందింది మృతురాలికి భర్త మహేష్ తో పాటు కుమారుడు ఉన్నారు గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం ఎమ్మెల్యే కడియం

**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:**

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని శాసన సభ్యులు కడియం శ్రీహరి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రేడ్ వన్ వడ్లకు 2320, సాధారణ వడ్లకు 2300, సన్న వడ్లకు 500 బోనస్ గా చెల్లించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయల పైన పంట రుణాలు తీసుకున్న రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. అందుకు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అప్పులు తీసుకొచ్చి రైతుల ఖాతాల్లో నిధులు చేస్తూ వారికి అండగా ఉంటుందని అన్నారు. డిసెంబర్ 9వ తేది లోపు మొత్తం 42 లక్షల మంది రైతులకు 31 వేల కోట్ల రూపాయల పంట



రుణాలు మాఫీ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందని ఈ సందర్భంగా తెలిపారు. పసలేని, పనిచేయని కొన్ని రాజకీయ పార్టీలు కావాలని పని కట్టుకొని ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి మాటలు నమ్మొద్దని ప్రజలకు తెలియజేశారు. రాజకీయాలకు, గ్రూపులకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేద్దామని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. జఫర్గడ్ ఐకెపి పనితీరు మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. శ్రీనిధి రుణాలు ఇప్పించే విషయాల్లో అవకతవకలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఐకెపి అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డి ,వైస్ చైర్మన్ ఐలయ్య ,పిఎసిఎస్ చైర్మన్ కరుణాకర్ రావు , ఆర్ డి ఓ వెంకన్న, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజి జడ్పీటీసీ బేబీ శ్రీనివాస్,వ్యవసాయ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో ముప్పనపల్లి గ్రామంలో సీసీ రోడ్స్

### -పనులను ప్రారంభించిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు...



**తరంగాలు /కన్నాయిగూడెం**

మంత్రివర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ గారి సూచనల మేరకు కన్నాయిగూడెం మండలకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముప్పనపల్లి గ్రామంలో సీసీ రోడ్స్ పనులు ప్రారంభం మంత్రివర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ గారి సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలం లోని ముప్పన పల్లి గ్రామంలో 300 మీటర్స్ గల సీసీ రోడ్స్ పనులను ప్రారంభించిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు...ఈ కార్యక్రమం లో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, గార్లతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ వైస్ చైర్మన్ కలిసిన ఎలిమినేటి జంగారెడ్డి





**తరంగాలు,ఆలేరు ఆర్సీ :**

హైదరాబాదులో నూతనంగా నియమించబడ్డ ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తంలను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఉప సర్పంచ్ల ఫోరం మోటకొండూర్ మండల అధ్యక్షులు ఎలిమినేటి జంగారెడ్డి.

## గంట సంజీవరెడ్డిని సన్మానించిన వద్దిరాజు రవిచంద్ర



**తరంగాలు/ ప్రతినిధి, కే సముద్రం:**

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన గంట సంజీవరెడ్డిని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హైదరాబాద్ లో ఘనంగా సన్మానించారు. అలాగే సంజీవరెడ్డికి రవిచంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేసముద్రం సిపిఎం మండల పార్టీ కమిటీ ఎన్నిక

### -పార్టీ కార్యదర్శి గా కోడిశాల వెంకన్న నియామకం




**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**



కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్స్ లో,సిపిఐ(ఎం) పార్టీ 6వ,మహాసభలు శుక్రవారం రాత్రి జరిగాయి. ఈ మహాసభలకు జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు గుణగంటి రాజన్న పాల్గొన్నారు. నూతన మండల కమిటీ 14 మందితో ఏర్పడగా,మండలప్రధాన కార్యదర్శిగా గోడిశాల వెంకన్న ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసముద్రం మండలం సిపిఎం పార్టీ కార్యదర్శిగా ఎంపిక చేసిన సిపిఎం పార్టీ జిల్లా కమిటీకి,మండల కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో పార్టీని విస్తరింప చేస్తానని,మండలంలోని ప్రజలు కార్మికులు,రైతుల సమస్యలపై ముందంజలో ఉంటానని ఈ సందర్భంగా తెలిపారు. మండల కమిటీ సభ్యులుగా మార్తినేని పాపారావు,బొబ్బల యాకూబ్ రెడ్డి,మోడెం వెంకటేశ్వర్లు,జల్లే జయరాజ్,తాడబోయిన. శ్రీశైలం,కావటి నరసయ్య,చాగంటి కిషన్,జాటోత్ వెంకన్న, నీరుటి జలంధర్,చందా వెంకన్న,అల్లుగొండ సావిత్ర, సోమరపు ఎల్లయ్య, పొన్నాల జ్యోతి కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### -పరీక్ష ప్యాడ్లు టై బెల్టులు ఐడి కార్డ్స్ అందజేసిన ముస్తఫా చికెన్ సెంటర్ యజమాని

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పట్టణ కేంద్రానికి చెందిన ముస్తఫా చికెన్ సెంటర్ యజమాని ఎండి దస్తగిరి పదివేల రూపాయలు విలువగల పరీక్ష ప్యాడ్లను శనివారం అందజేశారు. అదే విధంగా ఇతర దాతలు సుమారుగా 25 వేల రూపాయల వేయంతో ప్రోగ్రెస్ కార్డ్స్ మరియు టై బెల్ట్స్ ఐడి కార్డ్స్ లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు అందజేస్తున్న సేవలు ను కొనియాడారు, అంతేకాకుండా ప్రైవేటు




పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలలో అన్ని అర్హతలు గల ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలుచే మంచి బోధనలు నిర్వహిస్తున్నామని నాడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు నేడు ఉన్నత స్థానంలో అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈరోజు అదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా రావడం నేనే నిదర్శనమని ఆయన తెలిపారు రాబోయే రోజుల్లో విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్నింగ్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శులు పోలేపాక బిక్షపతి నాగేల్లివలి మనం యూత్ అసోసియేషన్ సభ్యులు బత్తిని నగేష్ గౌడ్ బత్తిని అరుణ్ కుమార్ గౌడ్ బుగ్గ ఉదయ్ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కె వి పి ఎస్ సమరశీల పోరాటాలు..



**తరంగాలు/ పరకాల**

కె వి పి ఎస్ 26వ వార్షికోత్సవ సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ జిల్లా కార్యదర్శి మంద సంపత్ శనివారం రోజున కెవిపిఎస్ ఏర్పడి 26 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కెవిపిఎస్ పరకాల టౌన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం రాజిపేట వద్ద 26వ వార్షికోత్సవ పట్టణ అధ్యక్షుడు దోర్నాల కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. మొదట కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి అంబాల రవీందర్ జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం, ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి మంద సంపత్ మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున అహింసా మార్గంలో పోరాడాలని,ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన, లక్ష్యాలుగా ఏర్పడిన కెవిపిఎస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, నేడు తెలంగాణ రాష్ట్రంలో అన్ని రకాల వివక్షతలకు వ్యతిరేకంగా అనేక విధాలుగా పోరాటాలు చేసిందని, రాష్ట్రంలో అనేక రకాలుగా జరుగుతున్న వివక్షతలను గుర్తించాలని దాని కోసం ప్రభుత్వం కమిషన్ వేయాలని పోరాడి జస్టిస్ పున్నయ్య కమిషన్ వేయించి ఈ రాష్ట్రంలో అనేక 56 రకాలుగా వివక్షతలు జరుగుతున్నాయని మొదట వెలికితీసింది ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించింది, కులాంతర వివాహితులకు రెండు లక్షల 50 వేల ప్రోత్సాహ బహుమానాన్ని ఇచ్చే జీవో 12 ను సాధించింది,101 యూనిట్ల ఉచిత విద్యుత్, స్మశాన స్థలాలు, అనేక పోరాటాల ద్వారా అనేక విజయాలు సాధించింది. నేడు ఈ రాష్ట్రంలో జరుగుతున్న కుల దురంకారహత్యలపై రాజీలేని పోరాటం నిర్వహించింది. కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ, ఎస్సీ, ఎస్టీల ఆత్మగౌరవం కోసం పాటుపడుతుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలపై అగ్రవర్ణాలు చూపిస్తున్న అన్ని రకాల వివక్షతలకు వ్యతిరేకంగా కెవిపిఎస్ పోరాడుతుందని, ఈ సమాజంలో అంటరానితనం, కుల వివక్షత లేని సమ సమాజ స్థాపన కోసం కేవీపీఎస్ జిల్లా వ్యాప్తంగా రాజులేని పోరాటాలు నిర్వహిస్తుండని. హనుమకొండ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో, గ్రామాల్లో కెవిపిఎస్ ఆవిర్భా వ దినోత్సవ. వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి చింత సుధాకర్, ఉపాధ్యక్షుడు మారపల్లి రత్నం, భాస్కర్, చింటూ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాలు

**తరంగాలు/ పరకాల**



పరకాల మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామమైన సీతారాంపురంలో రేణుక ఎల్లమ్మతల్లి గుడి వద్ద పరకాల మండలం కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మార్కా రామన్న గౌడ్ అధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాలు (తెలంగాణలో పదేండ్ల ప్రయాణం),జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగినయి. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు బుర్ర రాజమౌళి గౌడ్ ,సీతారాంపురం సొసైటీ అధ్యక్షుడు పోశాల బిక్షపతి గౌడ్, ప్రదాన కార్యదర్శి గుణిగంటి రవి గౌడ్, ఉపాధ్యక్షులు ఇల్లి రమేష్ గౌడ్, కార్యదర్శి బుర్ర సతీష్ గౌడ్, గుణిగంటి రాంమూర్తి గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ బొమ్మ రాజు గౌడ్, వేణు గౌడ్, రాజు గౌడ్, శంకర్ గౌడ్, నరేష్ గౌడ్, సామాజిక మిడియ పులి రాజు గౌడ్, పరకాల మండలంలో గీత కార్మికులు పాల్గొన్నారు.

## ఈర్య తండా అంగన్ బడిలో టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో అన్న ప్రసన్న.

**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**



చెన్నారావుపేట మండల కేంద్రంలోని శివారు ఈర్య తండా అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో అన్నప్రసన కార్యక్రమము ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధరమ్ సోతు స్వాతి రవి దంపతుల ద్వితీయ కుమారుడు మోహన్ పాల్ కు అన్నప్రసన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సెకండ్ ఎన్హెచ్ డే కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పవనకుమారి ఏఎన్ఎం పుష్పలత ఆశా వర్కర్ సుశీల తల్లులు. మౌనిక ,సువర్ణ ,పావని, అంజలి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక భరోసా



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో సూత్రపు మహేష్ ఇటీవలే అనా రోగ్యంతో మృతిచెందగా దశ దిన కర్మకు హాజరైన 2008-2009 బ్యాచ్ 10 వ తరగతి మిత్రులు 55 వేల రూపాయలను మృతుడి ఇద్దరి కూతుర్లు సూత్రపు శ్రీవల్లి,సూత్రపు శ్రీ వేణి పెరు మీద ఎస్ బి ఐ(ఎస్బిఐ) నెక్కొండ బ్యాంక్ లో ఫిక్సిడ్ డిపాజిట్ చేసి బాండ్ ను అందించండం జరిగింది.మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు సలిం పాషా, రామారపు రాము,కనకం రాజేష్,బరిగెల మహెష్ బి.శ్వేతా,ఎస్ డి తైసిన్,జి.రాజు,షేక్ సపీర్,ఎల్ రమేష్, రాపాక విజయ్,బి సురేష్,రవికుమార్, సి హెచ్ సందీప్,వెంకటేష్,సి. హెచ్ నరేష్, బి.రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డైరీలను పంపిణి

**-70 మంది విద్యార్థులకు ఐదు వేల విలువైన డైరీలను గ్రామానికి చెందిన యువకుడు గంధం భరత్**

**-ప్రపంచాన్ని మార్చగలిగే శక్తివంతమైన ఆయుధం విద్య**



**తరంగాలు/ ప్రతినిధి, కే సముద్రం:**
కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 70మంది విద్యార్థులకు ఐదు వేల విలువైన డైరీలను గ్రామానికి చెందిన యూవకుడు గంధం భరత్ విద్యార్థులకు అందేజేశారు.. ఈ కార్యక్రమం లో భరత్ మాట్లాడుతూ భవిష్యత్తు అంత చదువుదే, ప్రపంచన్ని మార్చాగలిగే శక్తివంతమైన ఆయుధమే విద్య, చదువు మన తలరాతను మారుస్తుంది. ప్రతి ఒక్కరు కష్టపడి చదవాలి ఎదగాలి, ఒక పుస్తకం, ఒక పెన్ను, ఒక చిన్నారి, ఒక టీచర్ మాత్రమే ఈ ప్రపంచను మార్చగలరు అని ఈ సందర్భంగా తెలిపారు.అర్పణపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి భవిష్యత్తు లో నా వంతు సాయ సహకారాలను అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమం లో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు రమ దేవి స్కూల్ చైర్మన్ హసీనా ఉపాధ్యాయులు రాజు స్వామి శ్రీనివాస్ ప్రణయ్ సురేష్ విజయ్ కుమార్ విద్యార్థిని తల్లిదండ్రులు మోడం రాజు సైదులు రమేష్ సతీష్ అరుణ రజిత యాకయ్య తదిరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే ప్రజాల ప్రభుత్వం....





-చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

**-సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..**

**-పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

**తరంగాలు/ పరకాల**
శనివారం రోజున పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఆత్మకూరు మండలం, దామెర మండలం, నడికూడ మండలం, పరకాల టౌన్ &రూరల్ కి చెందిన 19 మంది లబ్ధిదారులకు 19 లక్షల2204 వేల రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి&షాదీ ముబారక్ చెక్కులను మరియు 116 మంది లబ్ధిదారులకు 34లక్షల 15వేల500 రూపాయాల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కళ్యాణ లక్ష్మి&షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం 1183 మందికి 11 కోట్ల 84 లక్షల 37వేల 228 రూపాయలు, సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 755 మంది లబ్ధిదారులకు 2కోట్ల 35 లక్షల 07 వేల 500 రూపాయలను, ఎల్ఓసి పథకం ద్వారా 57 మందికి 1 కోటి 04 లక్షల 45 వేల రూపాయల విలువ గల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పంపిణీ చేసామని అన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను తప్పకుండా అమలు చేసి తీరుతామని, అర్హులైన ప్రతి రైతుకు 2 లక్షలలోపు రుణమాఫీ చేసి తీరుతామని అన్నారు. గత 10 సంవత్సరాల బి ఆర్ స్ పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రముగా మార్చి రాష్ట్రాన్ని దివాలా తీయించడమే కాకుండా నిరుపేదలకు అందించాల్సిన కళ్యాణ లక్ష్మి పథకం, సీఎంఆర్ఎఫ్ లో కూడా అవినీతికి పాల్పడిందని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రతి పేదవాడి ఆదుకోవాలనే సంకల్పంతో గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి &షాదీ ముబారక్ చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా మంజూరు చేసి అందించిన సీఎం రేవంత్ రెడ్డి కి లబ్ధిదారుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు.

## స్కూల్ పిల్లలకి కాంగ్రెస్ నాయకుల చిరు సహాయం

**-సీతారాంపురం పాఠశాల లో విద్యార్థులకి ప్లేట్లు గ్లాసులు అందజేత**



**తరంగాలు-డోర్నకల్ ఆర్సి**
మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు ఒకటి రెండు మూడవ తరగతి విద్యార్థులకు మరిపెడ మండల సీతారాంపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక మంచి ఆలోచనతో స్కూల్లోని చిన్నపిల్లలకి మధ్యాహ్న భోజనం తినడానికి ఉపయోగపడే విధంగా ఉంటాయని ఆలోచించి వారు ఉచితంగా పిల్లలకి ప్లేట్లు గ్లాసులు పంచిపెట్టారు వాటిని అందుకున్న చిన్నారులు చాలా ఆనందపడ్డారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ మాట్లాడుతూ మంచి మనస్సుతో విద్యార్థులకు వారికి తోచినంత లో ప్లేట్లు గ్లాసులు అందజేయడం ఒక మంచి పరిణామం అన్నారు ఇలాంటి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ మరెన్నో చేయాలి అని కోరారు ఈ కార్యక్రమంలో మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్ షేక్ అఫ్జల్ గంగయ్య బయ్య లింగయ్య డాక్టర్ ముత్యం రాకేష్ లింగయ్య బల్లెం రవి యాకూబ్ పాషా సర్వర్ శ్రీను మల్సూర్ వెంకటేష్ పాఠశాల ఉపాధ్యాయులు గుగులోతు మంగీలాల్ లింగాల మహేష్ గౌడ్ వెంకటేశ్వరరావు సందీప్ కవిత ఆదిలక్ష్మి సారిక విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## రైతు భరోసా పై తెలంగాణ రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
19- 10 - 2024 నర్సంపేట కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిచిన ప్రజాప్రతినిధులను, రైతూ భరోసా పైన నిలదీయాలి రైతు భరోసా పై మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయాలని రైతులకు మరియు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపు.నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెలంగాణలో ఆరు గ్యారెంటీలు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసింది. రైతుభరోసా క్రిందా ఎకరాకు రెండు పంటలకు 15000 ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఆరుసార్లు ప్రకటన చేసి దసరాకు కూడా రైతు భరోసా ఇస్తామని చెప్పింది .నేడు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.ఈ ఖరీఫ్ కు రైతు భరోసా ఇవ్వలేం అని చెప్పడం తెలంగాణ రైతులను మోసం చేయడమే.గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 14 సార్లు రైతులకు రైతుబంధు డబ్బులను ఖాతాలో జమ చేయడం జరిగింది. పంట కాలం ప్రారంభంలోనే రైతులకు పెట్టుబడి సహాయం కింద ప్రతి సంవత్సరం రైతుబంధుతో కెసిఆర్ రైతులను ఆదుకున్నారు.కానీ నేడు గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వడం లేదు రైతులకు పూర్తిగా రుణమాఫీ చేయడం లేదు.6 గ్యారంటీల పేరుతో,అబద్దాల హామీలతో రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, గెలిచిన ప్రజాప్రతినిధులను రైతులు నిలదీయాలి.రైతు భరోసా పై రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% పై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయాలని రైతులకు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.

## ఒకే రోజు ఖమ్మం మార్కెట్లోకి బజాజ్ సిఎన్జి బైకులు,మహేంద్ర తార్ రాక్స్ వాహనాలు విడుదల






**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఒకే రోజు ఖమ్మం మార్కెట్లోకి బజాజ్ వారి సిఎన్జి బైకులు, మహేంద్ర తార్ రాక్స్ వాహనాలు విడుదల చేశారు. టూవీలర్ రంగంలో బజాజ్ వారు ప్రపంచంలోనే మొదటిసారిగా సిఎన్జి ద్వారా నడిచే ఫ్రీడమ్ బజాజ్ బైక్ తమ అధికృత డీలర్ వెంకటరమణ ఆటోమొబైల్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య విడుదల చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ పెట్రోల్ డీజిల్ వాహనాల వల్ల కాలుష్యం పెరుగుతున్నదని గవర్నమెంట్ సబ్సిడీ ఇవ్వడం వల్ల ఎలక్ట్రికల్ సిఎన్జి గ్యాస్ వాహనాలు ప్రజలు ఎక్కువగా వాడుతున్నారని ఫోర్ వీలర్ రంగంలోనే కాకుండా టు వీలర్ రంగంలో కూడా బజాజ్ వారు సిఎన్జి ని తీసుకురావడం ఎంతో సంతోషదాయకమని అని అన్నారు. అలాగే మీ వాహనాలకు ఎప్పటికప్పుడు ఇన్సూరెన్స్ ఎలా కడుతున్నారో మన ఖమ్మం ప్రజలందరూ మున్సిపల్ టాక్స్ లు కూడా సకాలంలో కట్టి ఖమ్మం అభివృద్ధికి మీ సహకారాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా సందర్భంగా వివిసి గ్రూపుల సంస్థ అధిపతి వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వివిసి గ్రూప్ ఒకేసారి మూడు రకాల వాహనాలు విడుదల చేయటం ఇదే మొదట సారి అన్నారు. మొదటిగా ప్రపంచంలోనే మొదటిసారిగా బజాజ్ వారు టు వీలర్ రంగంలో సిఎన్జి వెహికల్ తీసుకురావటం ఎంతో ఆనందదాయకం అన్నారు. ఈ సిఎన్జి వెహికల్ పెట్రోల్ సీఎన్జీలో పనిచేస్తుందన్నార. రెండు కేజీల సిఎన్జి పెట్రోల్ తో సుమారు 300 కిలోమీటర్లు మైలేజ్ వస్తుందని అన్నారు. ఈ సిఎన్జి బైక్ ప్రీమియం లుక్ తో బ్యాటరీ లైఫ్ ఇండికేషన్ తో బ్లూటూత్ కనెక్టివిటీ తో మిస్సేడ్ కాల్ నోటిఫికేషన్ తక్కువ ధరకే ఇన్ని ఫీచర్స్ అవుతుంది అన్న ఫీలింగ్ జరుగుతుంది అని అన్నారు ఈ సీఎన్జీ బైక్ ఎక్స్ షోరూం ధర 94,995 లభ్యమవుతుంది అన్నారు. కెటిఎమ్ బైక్ ప్రియులకు సరికొత్తగా డ్యూక్ 200 సిసి టూ టౌన్ బాలకృష్ణ చేతుల మీదుగా విడుదల చేయడమైనది. అలాగే మహేంద్ర మహీంద్రా మొదటిసారిగా 05 డోర్లతో 6 ఎయిర్ బ్యాగులతో వచ్చినదని అన్నారు. ఈ మహేంద్ర కార్ బుకింగ్స్ ఓపెన్ చేయగానే ఒక గంటలో ఒక లక్ష 75000 కార్స్ బుక్ అయినవి. అంతే ఎంత డిమాండ్ గా ఉన్నదో అర్థం చేసుకోవాలని అన్నారు. మహేంద్ర కార్ పై కస్టమర్లకు ఉన్న ఒక నమ్మకమని నిరూపితమైనది. పవర్ఫుల్ సీతో ఆటోమేటిక్ మ్యాను ఆటోమేటిక్ మాన్యువల్ తో ఎక్స్ షోరూం ధర ఏమవుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య టూ టౌన్ సీఐ బాలకృష్ణ వివిసి సంస్థల చైర్మన్ ద్రౌపతి సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జ్యోతి సొసైటీ మదనపల్లి వారి సౌజన్యంతో జీసస్ స్థాయిలో జరుపుతున్నారు






**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-**
వాక్ ఫర్ ఫ్రీడమ్ నిశ్శబ్ద నడక అనే కార్యక్రమాన్ని అంతర్జాతీయ ఎన్జీవో ఆస్ట్రేలియా ఏ 21 ది మూమెంట్ ఇండియా ముంబై వారి సహాయ సహకారాలతో గ్రమ జ్యోతి సొసైటీ మదనపల్లి వారి సౌజన్యంతో దేశ స్థాయిలో జరుగుతున్నాయి స్థానిక ఎన్జీవో " శ్రీ ధరణి వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ పిల్లలతో నెక్కొండ మండలం వరంగల్ డిస్ట్రిక్ట్ యందు మానవ అక్రమరవాణా పై నిశ్శబ్ద ర్యాలీ నిర్వహించడము జరిగినది. సంస్థ అధ్యక్షురాలు కే.శోభరణి. ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలియజేస్తూ అక్టోబర్ 19 /10/2024 వ తేదీ స్వేచ్ఛ కోసం నడకనే బహుత్తర సైలెంట్ వాక్కును నిర్వహించడము జరిగినది ఈ బహుత్తర కార్యక్రమానికి వక్తలు మాట్లాడుతూ ఇది స్వాతంత్రం కోసం మేము నడిచే నడక న్యాయం మరియు మానవ గౌరవం కోసం నడిచే నడక ఆశా మరియు పునరుద్ధరణ కోసం నడిచే నడక ప్రతి అడుగులో బానిసత్వాన్ని నిర్మూలిస్తాం బానిసత్వం లేని ప్రపంచం సాధ్యమే మానవ అక్రమ రవాణా జీవితాలను నాశనం చేస్తున్న స్వేచ్ఛకు అంతిమ గెలుపు ఉంటుందని మాకు తెలుసు ప్రతి ఒక్క అడుగులో అనేకమందిని చేరుకోవడం మేము చూస్తాం ప్రతి ఒక్క అడుగులో అనేకమంది బాధితులు రక్షింపబడటం మేము చూస్తాం. ప్రతి ఒక్క అడుగులో మేము మరిన్ని ప్రాణాలు పునరుద్ధరించడానికి చూస్తాం బానిసత్వం ఇప్పటికీ ఉంది కానీ మేము దాన్ని ప్రతి చోటా మరి ఎప్పటికీ రద్దు చేస్తాం ప్రస్తుతం 21 శతాబ్దంలో కూడా బానిసత్వం ఇంకా ఉంది కానీ వ్యక్తులు వస్తువులుగా కొనబడుతున్నారు మరియు విక్రయించబడుతున్నారు ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ 2024 కారం ప్రపంచవ్యాప్తంగా 49.6 మిలియన్ల మంది ప్రజల అవయవాల దోపిడి లైంగిక శ్రమ బలవంతపు వివాహాలు మరియు గృహ ధాన్యంతో సహా వివిధ రకాల ఆధునిక బానిసత్వంలో చిక్కుకొని ఉన్నారు అంటే ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 150 మందిలో ఒక్కరు బానిసలుగా ఉన్నారు . బాలికలు ప్రధానంగా లైంగిక దోపిడీకి మహిళలు బాలికలు చిన్నారులే బలే అవుతున్నారు అబ్బాయిలు బలవంతపు శ్రమ కొరకు వాడబడుతున్నారు గృహంస బలవంతపు వివాహం సైనికత్వం మొదలైన వాటికోసం దోపిడీ చేస్తున్నారు. మానవ క్రమ రవాణా లేని సమాజాన్ని మనం అందరూ చూడాలనుకుంటున్నాం అందరికీ అవగాహన కల్పిస్తూ అలా జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత వహిస్తారని ఉమెన్ ట్రాఫి కింగ్ కు గురైన వారు హెల్ప్ లైన్ నెంబర్లను తెలియజేస్తూ 1098..181 ప్రజలు అప్రమత్తంగా ఉండి తనను తాను రక్షించుకోవాలని ప్రతి విషయంలో అవగాహన కలిగి ఉండాలని ఈ నిశ్శబ్ద నడక ద్వారా మీకు తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న. ప్రధాన ఉపాధ్యాయులు రంగారావు. పోలీస్ కానిస్టేబుల్ దర్శనం క్రాంతి. ప్రముఖ వైద్యులు ఈదు నూరి రాఘవులు ఉపాధ్యాయులు ఐలయ్య లక్ష్మణ్.శ్రీదేవి. వినయ్గారు కోబ్రా మేడం. ఉమాదేవి.పూర్ణిమ. సుధాకర్. డి ఆర్ రాఘవన్ మీడియా సిబ్బంది. స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు కోఆర్డినేటర్ ఇదినూరి రమేష్ జి.సౌజన్య న్. శ్వేత ఏ.గౌతమ్ పాల్గొన్నారు సంస్థ అధ్యక్షులు కే. శోభరణి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతు వేదికలో రైతులకు పొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ చేసిన

**-ఏ డి ఏ ( అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్) మరిపెడ డివిజన్ విజయ్ చంద్ర**



**తరంగాలు -డోర్నకల్ ఆర్సి**
శనివారం రోజు దంతాలపల్లి మండలానికి ఏడిఏ ( అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్) మరిపెడ డివిజన్ విజయ్ చంద్ర రావడం జరిగిందిఈ పర్యటనలో భాగంగా దంతాలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు పొద్దుతిరుగుడు విత్తనాలు ( సన్ ఫ్లవర్ మినీ కిట్స్) పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం కింద (NFSM) పొద్దు తిరుగుడు విత్తనాలను పంపిణీ చేయడం జరిగిందని, నీటి లభ్యత ఉన్న రైతులు ఈ పంట పండించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలియజేశారు. అదేవిధంగా గున్నేపల్లి,కుమ్మరికుంట్ల, వేములపల్లి గ్రామ శివారులలోని వరి, పత్తి పంటలను సందర్శించడం జరిగింది.వరి పంటలో ప్రస్తుతం అధికంగా వస్తున్న బ్యాక్టీరియా లీఫ్ బ్లైట్ నివారణ చర్యల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడం జరిగింది.వరి ప్రస్తుతం గింజలు ఏర్పడి పాలు పోసుకునే దశలో ఉన్నందున బ్యాక్టీరియా లీఫ్ బ్లైట్ నివారణకై (స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ ం టెట్రాసైక్లిన్ హైడ్రోక్లోరైడ్) వాలిడామైసిన్ వంటి మందులను పిచికారి చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.వాహిని,వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు గుమ్మడవెల్లి పర్శయ్య, వేల్పుల మల్లయ్య, కిషన్ నాయక్, దుబ్బాకుల వెంకన్న దుబ్బాక అవిలయ్య, సురేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి, బలరాం నాయక్ లకు ఘన సన్మానం

**-సత్కరించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా**
దిశ సమావేశానికి పాల్వంచకు విచ్చేసిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు,తెల్లం వెంకట్రావ్ లను డీసీఎంఎస్ చైర్మన్ రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన దిశ సమీక్ష సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన వీరికి కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికి వారిని శాలువా బొకేలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, గిడ్ల పరంజ్యోతి,ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, శనగా రామచందర్,ఎర్రం శెట్టి మధుసూదన్ రావు,ఉండేటి శాంతి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్..



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
బీసీ సంక్షేమ సంఘం ఖానాపురం మండల కమిటీ నియామక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గంద్రాతి శ్రీనివాస్, బాశెట్టి అశోక్ కుమార్.నర్సంపేట నియోజకవర్గం ఖనాపురం మండల బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీని వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా గంద్రాతి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా బాశెట్టి అశోక్ లతో పాటు అధ్యక్షునిగా సుంకరి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా అనంతుల వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారిగా తూడి కోటేశ్వరరావు, కార్యదర్శిగా తూడి మధు, సహాయ కార్యదర్శిగా చింతకింది శోభన్ లను ఎన్నుకున్నారు, ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల వెనుకబాటు తనానికి కారకులైన అగ్రవర్ణ నాయకుల పెత్తనానికి చరమగీతం పాడాలని అన్నారు. బీసీల ఐక్యతతో పాటు బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో మనం కుల వృత్తులుగా వేరైనా మనమంతా ఒక్కటే అనే నినాదంతో ఏకమై ఉద్యమించాలని అన్నారు. జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పోరాట ఫలితంలో భాగంగా కోన సాగుతున్న సమగ్రకుల గణన బీసీల రిజర్వేషన్ల పోరాటంలో వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం ముందు వరుసలో ఉండాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నందగిరి రజనీకాంత్, కోడి అశోక్ కుమార్ యాదవ్, నాయకులు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, మరి క్రాంతి కుమార్, రాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బిర్రు వినయ్ లు..



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-**
ఈరోజు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మా మిత్రుడు.దొంతి మాధవ రెడ్డి. వీరాభిమాని.గొల్లపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకుడిగా ఎన్నో సేవలు అందించి.పాత్రికేయ రంగంలో అడుగు వేసి వి6 వార్త పత్రికలో ఎడిటర్ గా పని చేస్తూ అదే రంగంలో అంచలంచలుగా ఎదగాలని కోరుకుంటూ. మిత్రుడు బిర్రు వినయ్. జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్, చంద్రుగొండ రామ పార్టీ అధ్యక్షులు గోకా అనిల్, గొల్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు మహేందర్, గొల్లపల్లి బీసీ సెల్ అధ్యక్షులు అప్పం శ్రీనివాస్, గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు అప్పం ప్రసాద్, బిర్రు మధుకర్, బీర్రు చరణ్ , బిర్రు చేతన్ , దద్దు కుమారస్వామి, దద్దు కొమురయ్య తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది... జిల్లా యూత్ నాయకులు బక్కి నరేష్ మాట్లాడుతూ మీరు ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఇలాగే అంచలంచలుగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నం అని తెలిపారు..

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల వసతులు కల్పించాలి

**-పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**తరంగాలు/ గీసుగొండ**
శనివారం రోజున గీసుకొండ మండలం ఊకల్ గ్రామంలో ది ఊకల్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాలకు రూ 500 ల బోనస్ ను ప్రకటించడం జరిగిందన్నారు. కనీస మద్దతు ధర పొందాలంటే రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలను పాటించాలి అన్నారు. ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు.

# అత్త మామ ఇంటి ముందు కోడలు నిరసన

**-నాకు న్యాయం కావాలి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** నాకు న్యాయం జరగాలంటూ ఖమ్మంలో పాత ఎఫ్సిఐ గోడౌన్ దగ్గర షేక్ జరీనా అనే యువతి అత్త మామ ఇంటి ముందు నిరసనకు దిగింది. కథనం లోకి వెళితే, షేక్ జరీనా వైఫ్/ఆఫ్ షరీఫ్ (లేటు) ఇంటి నెంబర్ 3-7-182/21/2/సి. సుందరయ్య నగర్ ఓల్డ్ యఫ్.సి.గోదామ్స్ ఖమ్మం, నివాసముంటున్నారు. యువతి తల్లిదండ్రులది పంద్రేగుపల్లి గ్రామం, ముదిగొండ మండలం.05-01-2020న షేక్.షరీఫ్ తో పెళ్లయిందని,ఒక కుమార్తె పాపకి 4 సం.లు. తన భర్త వైరల్ ఫీవర్తో 25వ తేదీ ఆగస్టు 2002 న మరణించాడు.తన భర్త మరణించిన తరువాత ఆరు నెలల వరకు తనను మంచిగానే చూసుకున్నారు. తన తల్లిదండ్రుల వద్దకు వస్తూపోతువుండేది.ఆ తరువాత నుండి తనను వేదించటం మొదలుపెట్టారు అత్తమామలు. అదేమిటని అడిగితే నీకు ఈ ఇంటిలో ఎలాంటి హక్కులేదు,నీకు మాకు ఎటువంటి సంబంధం లేదని తన పుట్టింటివారు ఇచ్చిన 10 లక్షల నగదు,10 తులాల బంగారం,వెండి ఆభరణములు,నా ఇంటి సామానులు అన్ని వారి వద్దనే వుంచుకుని ఇంటిలో నుండి గెంటి వేశారు.అట్టి విషయాన్ని పెద్ద మనుషుల ముందు పెట్టగా మాకు ఆ పిల్లకు సంబంధం లేదని వారు ఇచ్చినవన్నీ తిరిగిస్తానని మా దగ్గర మాత్రం ఉండొద్దని పుట్టింటికి పంపించారని పేర్కొన్నది.సిపి ఆఫీసులో,త్రీ టౌన్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసు వారు తన అత్త,మామను మరిదిని పిలిచి అడగగా మాకొద్దు వారు ఇచ్చినవన్నీ రెండు నెలల్లో ఇస్తానని ఒప్పుకున్నారు.రెండు నెలలు అయిన తరువాత సి.ఐ.ని సంప్రదించగా సి.ఐ.తన మామ షేక్. సైదా ని పిలిపించగా అడిగితే నా వద్ద ఏమీ లేవని,ఏమీ చేసుకుంటారో చేసుసకుని వెళ్ళిపోయాడు. ఇలా పలుమార్లు అహంకార ద్వారణ తో పోతూ తన్ను కుటుంబాన్ని అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని ఆ మహిళ ఆవేదన చెందుతుంది. అందుకే ఇంటి ముందు ధర్నా చేయాల్సి వచ్చిందని అంటుంది.నాకు నా పిల్లకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతూనే ఉంటానని అంటుంది.నా యందు దయవుంచి నా మామ షేక్.సైదా,నా అత్త షేక్.సఫియాబేగం,నా మరిది షేక్. రంజాన్ పాషా లపై చర్య తీసుకొని నాకు న్యాయం చేయాలని వేడుకుంటుంది ఆ యువతి.


## నాబార్డ్ ఆధ్వర్యంలో



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :-** నిర్వహించిన పిఎసిఎస్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం టీఎస్ క్యాబ్ శిక్షణ శిబిరానికి హాజరైన అమ్మినాబాద్ సహకార సంఘం అకౌంటెంట్ పరికి అశోక్. (తెలంగాణ చేతనం) చెన్నారావుపేట సహకార సంఘం పిఎసిఎస్ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాం టీఎస్ క్యాబ్ నాబార్డ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర లోని సహకార సంఘాల సిబ్బందికి సహకార సంఘాల అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఆ కార్యక్రమానికి వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అమ్మినాబాద్ సహకార సంఘం అకౌంటెంట్ పరికి అశోక్ హాజరై నాడు.సంఘాలలో కామన్ అకౌంటింగ్ విధానంలో పుస్తకాల నిర్వహణ సంఘాలు ఎన్ పి ఏ కాకుండా ఏ విధమైన పద్ధతులు అవలంబించాలని సంఘాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలని వాటిపై శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వరంగల్ ,కరీంనగర్, ఆదిలాబాద్ ,మహబూబ్నగర్, హైదరాబాద్ మరియు ఫ్యాకల్టీ మెంబర్స్ , విజయ శంకర్, ఉమామహేశ్వర్ ,ఈశ్వరరావు, జి.ఎల్ సురేష్, మంజూరు గౌసియా, విజయ్ కుమార్ రెడ్డి లు శిక్షణ ఇచ్చారు..

## నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది..

**-పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**




**తరంగాలు/ గీసుగొండ** శనివారం రోజున గీసుగొండ మండలం కోనాయమాకుల లోని రైతు వేదికలో 43 మంది లబ్ధిదారులకు 43లక్షల 4988 వేల విలువగల కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ చెక్కులను, 43మంది లబ్ధిదారులకు 14 లక్షల 11వేల రూ విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు.పేదింటి ఆడబిడ్డలకు అండగా కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ పథకాలు నిలుస్తున్నాయని అన్నారు.

## సీటీ స్కాన్, టిఫా సేవలు వెంటనే పునరుద్ధరణ చేయాలి సిపిఎం

**-సిపిఎం పార్టీ,టూ టౌన్ కమిటీ,ఆధ్వర్యంలో వినతి పత్రం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ప్రభుత్వ హాస్పిటల్ లో పేద,మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించే సీటీ స్కాన్,టిఫా సేవలను వెంటనే పునరుద్ధరణ చేయాలి అని డిమాండ్ చేస్తూ శనివారం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.కిరణ్ కుమార్ కు సిపిఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా సీటీ స్కాన్ సేవలు నిలిచిపోయాయి అని,పేదలకు,మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించే సీటీ స్కాన్ ను వెంటనే అందుబాటులో తేవాలని డిమాండ్ చేశారు.ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులు,పక్షవాతం బాధితులకు,ఇతర వ్యాధులకు అత్యవసరమైన సీటీ స్కాన్ నిలిచిపోవడంతో ప్రయివేటు ఆసుపత్రికి వెళ్ళడం వల్ల ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు.మహిళలకు ఉపయెగపడే టిఫా స్కానింగ్ మిషన్ పనిచేయడం లేదు అని,30 లక్షలు ఖర్చు పెట్టినా ఉపయెగం లేకపోవడంతో మహిళలు బయట ప్రయివేటు ఆసుపత్రిలో డబ్బులు పెట్టి స్కానింగ్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది అని చెప్పారు.సీటీ స్కాన్ కు,టిఫా స్కానింగ్ కు ఒక్కొక్కరికి మూడు వేలు పైగా ఖర్చు పెడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు.గత కాలంగా త్రాగునీటి సౌకర్యం సరిగా లేదు అని వెంటనే ఈ సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.గుండె సంభవించి వెంటనే ఒక పర్మనెంట్ డాక్టర్ ను నియమించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు రమేష్, భద్రం,ఉపేంద్ర, సాగర్,నాగరాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో 'జర్నలిస్ట్' నిట్టా సుదర్శన్ పై దాడి

**రాజకీయ కోణమా?పాతకక్షలా?**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఇల్లెందులో మారణఆయుధాలతో విలేకరి పై దాడి చేసిన సంఘటన గత అర్ధరాత్రి చోటుచేసుకుంది. కొంతమంది దుండగులు ఎన్. సుదర్శన్ అనే విలేకరిపై మారణయుధాలతో దాడి చేసిన సంఘటన ఆలస్యంగా వేలుగులోకి వచ్చింది.ఇందుకు సంబంధించిన పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దుండగులు చేసిన దాడిలో సుదర్శన్ కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వైద్యశాలకు తరలించారు.పరిస్థితి విషమంగా మారడంతో అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు. అయితే సుదర్శన్ పై దాడి పాత కక్షల నేపథ్యంలోనే జరిగి ఉంటుందని పలువురు పాత్రికేయులు అభిప్రాయపడుతున్నారు.ఈ దాడికి సంబంధించి ఇల్లందు జర్నలిస్టులతో పాటు జర్నలిస్టు సంఘాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.రాజకీయ కక్షల నేపథ్యంలోను ఈ దాడి జరిగి ఉంటుందన్న అనుమానాలు సైతం పాత్రికేయులు, కుటుంబీకులు,ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనూ సుదర్శన్ కు పలు తగాదాలు ఉన్నట్లు ఆ కోణంలోనూ దాడి జరిగి ఉండొచ్చు అన్న అభిప్రాయాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి.విలేఖరి పై దాడిని పోలీసులు సీరియస్ గా తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవు

**-30 రోజులుగడువు లోపే నూతన వాహన రిజిస్ట్రేషన్ తప్పనిసరి**

**-రాష్ డ్రైవింగ్,ట్రిబుల్ రైడింగ్,హెల్మెట్ లేకుండా డ్రైవింగ్,వాహన శబ్ద వాయు కాలుష్యం చేస్తే పనిష్మెంట్ తప్పదు**

**-సీపీ సునీల్ దత్ ఆదేశాలతో ద్విచక్రవాహన దారులకు ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు అవగాహన**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ద్విచక్ర వాహనదారులు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు హెచ్చరించారు.శనివారం ఖమ్మం సీపీ సునీల్ దత్ ఆదేశాల మేరకు వాహన తనిఖీలు చేపట్టారు.ఖమ్మం నగరంలో నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న 30మందికి ఖమ్మం ట్రాఫిక్ పోలిస్ స్టేషన్ ఆవరణలో అవగాహన కల్పించి నెంబర్ ప్లేట్లను తెప్పించి వాహనాలకు ఏర్పాటు చేయించి ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించారు.నేటి యువత ఫ్యాషన్ పోకడలకు పోకుండా.. ఇతరులను ఆకర్షించే విధంగా ర్యాష్ డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడవద్దని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ప్రకారం ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి, తమ వాహనాలకు నెంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసుకోవాలని, నూతన వాహనాలకు కూడా నంబర్ ప్లేట్లు సరిగా ఉండాలని సూచించారు.

## జి వో నెంబర్ 317 రద్దు చేయాలి,

**-పెండింగ్ డి ఏ లను దీపావళికీ ముందే విడుదల చేయాలి.**

**-యూ ఫ్ ఏ యాకుబ్ పాషా రాష్ట్ర జనరల్ సెక్రటరీ**

**-తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్**



**తరంగాలు/ నడికూడ** ఈ నెల 23 వ తేదిన జరుగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో పెండింగ్ లో ఉన్న డి ఏ లు విడుదల చేయాలని 317 జీ వో ను రద్దు చేయాలనీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ యూ ఫ్ ఏయాకుబ్ పాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. 317 జీ వో వలన ఎంతో మంది ఉద్యోగుల జీవితాలు చిన్న భిన్నం అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతిగా ఉండాలన్నారు. అదే విధంగా పి ఆర్ సి కూడ తక్షణమే ఇవ్వాలని అన్నారు. దీపావళికి ముందే ఉద్యోగులకు తీపి కబురు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీపావళి వరకు పెండింగ్ డి ఏ లు ఇవ్వకుంటే తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొట్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు నవీన్ కుమార్, మున్నంగీ రఘు, సి వో మహమ్మద్ ఆసిఫ్ ఖాన్, బొక్క ఏలీయా, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

**-పెద్దపల్లిలో వచ్చే నెల 3వతేదీన ఆదివారం మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** పెద్దపల్లి శివార్లలోని బంధంపల్లి స్వరూప గార్డెన్స్ లో ఉదయం 10:30గంటలకు ప్రారంభమయ్యే ఈ సమ్మేళనానికి జిల్లాలోని మున్నూరుకాపులంతా హాజరవుతారు.ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్స్ ను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ వీ.ప్రకాష్ లు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమ్మేళనం నిర్వాహకులు బండి సంజీవ్,వనమాల ప్రవీణ్,యాద క్రాంతి,చింతపండు మహేందర్, లవకుమార్,సంజీవ్,హాజారే నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## విరమల్లు భౌతిక దేహానికి పిఎసిఎస్ ఛైర్మన్ నివాళి..

**-బాధిత కుటుంబానికి రూ. 4వేలు ఆర్థిక సహాయం అందజేసిన కౌడగాని రాజేష్ ఖన్నా**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేగుల విరమల్లు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న పాక్స్ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,రూ. 4వేలు ఆర్థిక సహాయం అందజేశారు.పాక్స్ ఛైర్మన్ తో పాటు పరామర్శించిన వారిలో తాళ్ళపెల్లి యాదగిరి, రాజేంద్రప్రసాద్, కమ్మగోని సాంబమూర్తి, సోల్తీ రాజబాబు, దోమ్మటి శంకరి, కారోబార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ వద్దు





-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**
నిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎదురయ్యే ఆరోగ్య సమస్యల పట్ల అశ్రద్ధ వహించద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ సిబ్బంది,హెూంగార్డ్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు,విశ్రాంతి పోలీస్ ఉద్యోగులు,పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు.భీమారంలోని శుభం కళ్యాణ వేదికలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గోని శిబిరాన్ని ప్రారంభించారు. హనుమకొండ హంటర్ రోడ్డులోని మెడికవర్ హస్పటల్స్,శరత్ మాక్స్ విజన్ ఐ హస్పటల్స్ సౌజన్యంతో ఏర్పాటు ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, కార్డియాలజీ,గైనకాలజీ,ఆర్థోపెడిక్,న్యూరాలజీ, పల్మనాలనీ, మెడికల్ గ్యాస్ట్రో, కంటి విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పోలీస్ సిబ్బందితో పాటు





వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలను నిర్వహించారు.అవరమైన సిబ్బంది డాక్టర్ల సూచహన మేరకు షూగర్, ఈసిజీ, 2డి ఎకో, సిఎఫ్‌టి, పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సైతం కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు. ఈ శిబిరానికి వచ్చిన పోలీస్ సిబ్బందిలో ఎలాంటి వ్యాధులతో భాధపడుతున్నారు. వారు ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ వైద్యులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న పోలీస్ సిబ్బంది కేవలం పరీక్షలతో సరిపెట్టుకోకుండా డాక్టర్లు సూచించిన సలహాలను పాటిస్తూ సమయానికి మందులను తీసుకుంటూ సిబ్బంది ఆరోగ్యంగా వుండాలని, ముఖ్యంగా సిబ్బందికి విధి నిర్వహణలో ఎన్ని వత్తిళ్ళు వున్న ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం, యోగ చేయడంతో పాటు దైనందిక ఆహారపు అలవాట్లలో మార్పు అవరసమని. పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా వుంటే శాంతి భద్రతలు పరిరక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలమని, సిబ్బంది ఆరోగ్యాలను పరిరక్షించాల్సిన బాధ్యత తన వుందని,ఈ వైద్య శిబిరంలో సహకరించిన మెడికవర్, మాక్సీ విజన్ హస్పటల్స్ యాజమాన్యం,వైద్యులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు.ఈ సమావేశంలో వెస్ట్‌జోన్ డిసిపి రవీందర్,అదనపు డిసిపిలు రవి, సంజీవ్,సురేష్‌కుమార్‌తో పాటు ఎసిపిలు,ఆర్.ఐలు, ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఎస్.ఐలు ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది,వైద్యులు పాల్గోన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలను మరువద్దు





-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను ప్రజలు మరువద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే) పురస్కరించుకోని పోలీసులు క్రోవ్వోత్తుల ర్యాలీని నిర్వహించారు.వరంగల్ పోలీస్ కమిషనర్తో పాటు పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బందితో పాటు,పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.అశోక జంక్షన్ నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్



కార్యాలయము వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో వారు పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని అమరవీరుల స్థూపం వద్ద చేరుకోని అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. నక్సలైట్ల చేతుల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వృధాపోవని,వారి త్యాగాల ద్వారా నేడు ప్రశాంత వాతవరణం నెలకొందని, అలాగే అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేది నుండి 31 తారీఖు వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా పోలీస్ కమిషనర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిసిపిలు రవీందర్,అదనపు డిసిపిలు సంజీవ్,సురేష్ కుమార్,రవితో పాటు ఏసిపిలు,ఇన్స్ స్పెక్టర్లు , ఆర్.ఐలు,ఎస్.ఐలు,ఇతర పోలీస్ సిబ్బంది,పోలీస్ అమర వీరుల కుటుంబం సభ్యులు, జాగృతి కళా బృందం, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

# నేడు నర్సంపేటలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య

-రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి.
-ఖిలా వరంగల్ పెట్రోల్ పంప్ వై జంక్షన్ లో పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**
నేడు నర్సంపేటలో జరిగే అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కోరుతూ ఖిలా వరంగల్ పెట్రోల్ బంక్,ఏరియా వై జంక్షన్ లో ప్రజా సంఘాల నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు.కౌన్సిల్ కార్యక్రమంలో ముందుగా ఉదయం 11 గంటలకు నర్సంపేట బస్టాండ్ సెంటర్లోని అమరవీరుల స్థూపం వద్ద నుండి అరుణోదయ కళాకారులతో ప్రదర్శన ఉంటుందని,ఆ తర్వాత మాదన్నపేట రోడ్డుకు ఉన్నటువంటి సిటిజన్ క్లబ్ లో, కౌన్సిల్ ప్రారంభమవుతుందని, అనంతరం మధ్యాహ్నం రెండు



గంటలకు బహిరంగ సభ జరుగుతుందని వారు తెలిపారు.ఈ సభకు అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు పి .వేణు అధ్యక్షత వహిస్తారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కే గోవర్ధన్ ఆంధ్రప్రదేశ్ అరుణోదయ అధ్యక్షులు చొప్పరి జాలన్న, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య ప్రముఖ కవి గాయకులు యోచన,పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, అరుణోదయ రాష్ట్ర నాయకులు తారాచంద్, ఇడంపాక శ్రీశైలం, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పూలక్క, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు జి అజయ్ లు ప్రసంగిస్తారని వారు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ఈ సభలో అరుణోదయ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని వారన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు,పి వై ఎల్ జిల్లా నాయకులు గంద్రతి హరిబాబు, ఐ ఎఫ్ టి యు నగర ప్రధాన కార్యదర్శి బన్న నర్సింగం, సాంబయ్య, ఇనుముల కృష్ణ, ఎండి అక్బర్, అమర్,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

-50 కిలోల బియ్యం అందజేసిన కాంగ్రెస్ నాయకులు మారుపట్ల సాయి



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :**
వరంగల్ 18వ డివిజన్ లోని కాంగ్రెస్ మహిళ నాయకురాలు మైదం ఉమా భర్త మైదం భాస్కర్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మారుపట్ల సాయి శనివారం బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించారు. అనంతరం 50 కిలోల బియ్యాన్ని మారుపట్ల సాయి మృతుని కుటుంబ సభ్యులకు అందజేశాడు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శెట్టి మోహన్ ,సందెల లాజర్,రాష్ట్ర కాంగ్రెస్ మహిళ నాయకురాలు పుష్ప,కాంగ్రెస్ నాయకులు గబ్బిటి సుధాకర్,కొనగల నర్సింగం,తదితరులు పాల్గొన్నారు.

# సుంకరి శ్రీనివాస్ ను ప్రమర్శించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**
వర్ధన్నపేట మండలం కట్రాల గ్రామ సమీపంలో ఇటీవల జరిగిన ట్రాక్టర్,ఆర్టీసీ బస్ ఢీకొన్న సంఘటనలో ఇల్లంద గ్రామానికి చెందిన సుంకరి శ్రీనివాస్ ట్రాక్టర్ డ్రైవర్ కు తీవ్ర హన్మకొండ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శ్రీ చక్ర హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ట్రాక్టర్ డ్రైవర్ సుంకరి శ్రీనివాస్ ను పరామర్శించారు.అనంతరం వైద్యులతో మాట్లాడి అతనికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,మండలయూత్ కాంగ్రెస్ నాయకులు పత్రి భానుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ఏకపాత్రాభినయం అట్టర్ ప్లాప్

-టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ఎద్దేవా



**తరంగాలు ప్రతినిధి/ హైదరాబాద్:**
మూసీ నది పునరుజ్జీవం అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ చేసిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ అంతా ఆత్మస్తుతి.. పరనిందలాగా ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ విమర్శించారు. హైదరాబాద్ గాంధీభవన్లో శనివారం ఆయన మిడియాతో మాట్లాడుతూ కేటీఆర్ వాస్తవాలను వక్రీకరించి, అవాస్తవాలను వల్లెవేస్తూ, తెలంగాణ సమాజాన్ని తప్పుదోవ పట్టించాలని కేటీఆర్ ఏకపాత్రాభినయం అట్టర్ ప్లాప్ అయిందని ఎద్దేవా చేశారు.ఏ ప్రభుత్వమైనా ఏదేని ప్రాజెక్టును ప్రారంభించే ముందే ప్రాధాన్యతలను తెలియజేస్తే, నిపుణులు విధివిధానాలను, పునరావాస ప్యాకేజీలను, బడ్జెట్ అంచనాలను రూపొందించి నివేదిక సమర్పిస్తారు.అపుడు ప్రభుత్వం ఆ నివేదికపై పూర్తిస్థాయి సమీక్ష జరిపి పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తుంది.మాజీ మంత్రి కేటీఆర్ కు ఈమాత్రం తెలియదా అని బండి సుధాకర్ గౌడ్ ప్రశ్నించారు. మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనప్రాయంగా చెబితే,1 లక్షా 50 వేల కోట్ల రూపాయలు లూటీ జరుగుతుందని కేటీఆర్ గోబెల్స్ ప్రచారం చేయడం ఆయన అవివేకానికి నిదర్శనమని బండి దుయ్యబట్టారు.కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నపుడు మూసీ నదిపై సమీక చేసి,ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లు ఫిక్స్ చేసి, నిర్వాసితులకు టీడీఆర్ బాండ్లు,డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని నిర్ణయించింది నిజమే కదా? అని బండి గుర్తు చేశారు.వికారాబాద్ అనంతగిరి కొండల నుంచి నల్లగొండ జిల్లాలో కృష్ణా నదిలో కలిసేదాకా దాదాపు 3 లక్షల 25 వేల ఎకరాలకు సాగునీటికి, భూగర్భ జలాలు పెరిగి సాగునీటికి ఉపయోగపడుతున్న మూసీని అవహేళన చేయడం కేటీఆర్ దురహంకారానికి నిదర్శనమేనని బండి విమర్శించారు. అధికారం పోయిన బాధను జీర్ణించుకోలేని కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నాడని, బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు ప్రజలు నమ్మబోరని, సరైన సమయంలో బుద్ధి చెబుతారని బండి హెచ్చరించారు.

MOVIES TIME




తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463



# విశ్వక్‌సేన్‌తో కృతిశెట్టి ఆటపాట..

మంగళూరు సోయగం కృతిశెట్టికి అవకాశాలైతే వస్తున్నాయి కానీ.. ఆశించిన స్థాయిలో విజయాలు మాత్రం దక్కడం లేదు. ఏడాదికాలంగా తెలుగు ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్న ఈ అమ్మడు ఇక్కడ భారీ అవకాశం కోసం ఎదురుచూస్తున్నది. తాజా సమాచారం ప్రకారం కృతిశెట్టి టాలీవుడ్‌లో బంపరాఫర్‌ను సొంతం చేసుకున్నట్లు తెలిసింది. యువ హీరో విశ్వక్‌సేన్‌తో జోడీ కట్టబోతున్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే 'జాతిరత్నాలు' ఫేమ్ కేవీ అనుదీప్ దర్శకత్వంలో విశ్వక్‌సేన్ ఓ చిత్రాన్ని చేయబోతున్నాడు. 'వీఎస్ 14' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ సినిమా తాలూకు అనౌన్స్‌మెంట్ ఆగస్ట్‌లో వెలువడింది. త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాలో కృతిశెట్టిని కథానాయికగా ఖరారు చేసినట్లు తెలిసింది. ఈ విషయంలో ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయని, త్వరలో మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వస్తుందని చెబుతున్నారు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమాను తెరకెక్కించబోతున్నారని నాన్‌స్టాప్ వినోదంతో ఆకట్టుకుంటుందని మేకర్స్ అంటున్నారు. ప్రస్తుతం కృతిశెట్టి తమిళంలో మూడు చిత్రాలతో బిజీగా ఉంది.



# ఇంత అందాన్ని అలా వదిలేయకండయ్యా.!

చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి క్రేజ్ తెచ్చుకుంది ముద్దుగుమ్మ నేహా శెట్టి. మోడలింగ్ లో కెరీర్ మొదలు పెట్టిన ఈ బ్యూటీ ఆతర్వాత మెల్లగా సినిమాల్లోకి వచ్చింది. మొదట్లో కన్నడ సినిమాల్లో నటించింది. ఆతర్వాత తెలుగులోకి వచ్చింది. నేహా శెట్టి కర్నాటకలోని మంగళూరులో పుట్టి బెంగళూరులో పెరిగింది. నేహా, 2014లో మిస్ మంగళూరు అందాల పోటీతో గెలిచింది. మిస్ సౌత్ ఇండియా 2015 రన్నరప్‌గా నిలిచింది. ఇక 2018లో పూరి జగన్నాథ్ దర్శకత్వం వహించిన మెహబూబా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. 2021లో నేహా రెండు సినిమాల్లో నటించింది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్‌లో చిన్న పాత్రతోపాటు గల్లీ రౌడీలో ప్రధాన పాత్ర పోషించింది. 2022లోవచ్చిన డిజే టిల్లు సినిమా ఈ అమ్మడు క్రేజ్ ను డబుల్ చేసింది. డిజే టిల్లు సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో నేహా క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ఈ సినిమాలో తన నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది నేహా. డిజే టిల్లు తర్వాత ఈ అమ్మడికి వరుస ఆఫర్స్ వచ్చాయి. బెదురులంక 2012,రూల్స్ రంజన్,గ్యాంగ్స్ అఫ్ గోదావరి సినిమాలు చేసింది. అలాగే టిల్లు స్క్వేర్ గెస్ట్ రోల్ లో కనిపించింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ అమ్మడికి ఆఫర్స్ కరువయ్యాయి. ప్రస్తుతం నేహా చేతిలో ఒక్క సినిమా కూడా లేదు. కానీ సోషల్ మీడియా ద్వారా అభిమానులను ఆకట్టుకుంటుంది. తాజాగా కొన్ని ఫోటోలు వదిలింది ఈ అమ్మడు.



# కాస్ట్ కౌచింగ్ అంతా దుష్ప్రచారమే

## తెలుగు పరిశ్రమపై అనన్య నాగళ్ల

అచ్చ తెలుగమ్మాయి హీరోయిన్ అనన్య నాగళ్ల త్వరలో పొట్టేల్ అనే రూరల్ పీరియాడిక్ డ్రామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. దీపావళికి ఈ మూవీ రిలీజ్ కానున్న నేపథ్యంలో తాజాగా ఈ చిత్ర యూనిట్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కాస్టింగ్ కౌచ్ పై షాకింగ్ ప్రశ్నలు వేయగా నటి అనన్య కూడా అదే రేంజ్‌లో జవాబు ఇచ్చి ఔరా అనిపించింది. తెలుగు అమ్మాయిలు ఇండస్ట్రీలోకి రావాలంటే భయపడతారు.. అవకాశాలు ఇవ్వాలంటే కమిట్మెంట్ అడుగుతారని టాక్ ఉంది కదా మీకు ఇలాంటి అనుభవం ఎదురైందా అని ఓ మహిళా విలేకరి అనన్య కు ప్రశ్న వేసింది. దానికి ఆమె మీరు తెలుసుకోకుండా వంద శాతం ఉంటుందని ఎలా అడుగుతున్నారని జవాబిచ్చింది. మీరు చేసే అగ్రిమెంట్ట్‌లో కూడా ఉంటుందట కదా, మా ఫ్రెండ్సే చెప్పారు అని మరో క్వశ్చన్ వేయగా ఈ వందశాతం తప్పు అని ఆనన్య సమాధానమిచ్చింది. అవకాశం రావడం కంటే ముందే కమిట్మెంట్ అనేది టాలీవుడ్‌లో లేదని, ఎక్కడైనా పాజిటివ్, నెగెటివ్ అనేది సమానంగా ఉంటాయని మీరు ఎక్స్ పీరియన్స్ చేయకుండా అలా ఎలా అడుగుతున్నారంటూ అనన్య ఆన్సర్ ఇచ్చింది. అంతేగాక నటిగా నేను చెబుతున్నా క్యాస్టింగ్ కౌచ్ పరిస్థితులైతే ఇండస్ట్రీలో లేవని తెలిపారు. నేను ఆ ఫీల్డ్ లోనే ఉన్నా. మీరు అనుకున్నది ఇక్కడ లేదని అనన్య గట్టిగా బదులిచ్చింది. అక్కడ అనన్య సమాధానాలు విన్న చాలామంది అనన్య ధైర్యాన్ని, బయ పడకుండా చెప్పిన విధానాన్ని చాలామంది మెచ్చుకోవడమే కాక చప్పట్లతో ప్రశంసించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.




# ప్రీ ఇండిపెండెన్స్ స్టోరీగా ఫౌజీ

ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రానికి 'ఫౌజీ' అనే టైటిల్ పరిశీలిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా నటిస్తున్నాడు. అందుకే ఈ టైటిల్ పెడితే బాగుంటుందని చిత్రబృందం భావిస్తోందట. ప్రస్తుతానికి ఇదే ఈ సినిమా వర్కింగ్ టైటిల్. దీనికంటే మంచి టైటిల్ ఆలోచన వస్తే.. దాన్నే ఫిక్స్ చేస్తారట. లేదా 'ఫౌజీ' టైటిల్‌నే ఖరారు చేస్తారట. 1947 కంటే ముందు సాగే కథ ఇది. ప్రభాస్ బ్రిటీష్ సైన్యంలో ఓ సోల్జర్‌గా కనిపించనున్నాడు. అయితే ఇప్పటికే వరుసగా మూడు, నాలుగు సినిమాల షూటింగ్స్ తో ప్రభాస్ బిజీబిజీగా గడుపుతున్నారు. మరోవైపు ఫౌజి సినిమా షూటింగ్ కూడా ప్రారంభమవడంతో ఈ సినిమా నుంచి ఓ అప్డేట్ అందింది. ప్రభాస్ బర్త్ డే సందర్భంగా ఆ ట్రీట్ రివీల్ చేయబోతున్నారు. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్', 'ఫౌజి', 'సలార్ 2', 'కల్కి 2', 'స్పిరిట్' సినిమాల్లో నటిస్తున్నారు. మొదటగా వచ్చే ఏడాది సమ్మర్‌లో రిలీజ్ కానున్న మారుతీ చిత్రం 'ది రాజా సాబ్' షూటింగ్ లో బిజీబిజీగా గడుపుతున్నాడు. ఈ క్రమంలోనే మొదలుపెట్టిన హను రాఘవపూడి 'ఫౌజి' సినిమా షూటింగ్ కూడా ప్రారంభమైంది. అయితే ప్రస్తుతం ప్రభాస్ డేట్స్ లేకపోవడంతో డైరెక్టర్ మొదటి షెడ్యూల్‌లో ఇతర సీన్స్ చిత్రీకరిస్తున్నారు. అయితే ఈ నెల 23న బర్త్ డే అనంతరం ప్రభాస్ ఫౌజి షూటింగ్‌లోకి ఎంటర్ కానున్నడని సమాచారం. అలాగే 2, 3 వారాలు ఫౌజి సినిమాకే కేటాయించనున్నట్లు తెలుస్తోంది. రోవైపు ప్రభాస్ అభిమానులకు భారీ ట్రీట్ ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 23న కొత్త సినిమాల అప్‌డేట్‌లతోపాటు ఆయన గత చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించడానికి మేకర్స్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ప్రభాస్ నటించిన అరడజనకు పైగా సినిమాలు రీ రిలీజ్ చేయనున్నారు. మిస్టర్ పర్ఫెక్ట్, మిర్చి, ఛత్రపతి, ఈశ్వర్, రెబల్, సలార్ చిత్రాలు రిలీజ్ కానున్నాయి.

# అలాంటి వ్యక్తినే ఇష్టపడతా



కాబోయే భర్త ఎలా ఉండాలి? తనకు ఎలాంటి గుణగణాలుండాలి? అనే విషయాలపై క్లారిటీ ఇచ్చింది చెన్నయ్ చందమామ శ్రుతిహాసన్. తాజా ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'శారీరకంగా స్ట్రాంగ్‌గా ఉండటం ముఖ్యం కాదు. మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. అదీ ముఖ్యం. సృజనాత్మక భావాలు, స్ఫూర్తినింపే ఆలోచనలు మనిషికి ఆభరణాలు. ఈ లక్షణాలున్న వ్యక్తి తారసపడితే, తనకూ నేను నచ్చితే.. తప్పకుండా పెళ్లాడతా. ఆదర్శవంతమైన భాగస్వామి ఎప్పుడూ నవ్విస్తూ సరదాగా ఉంటాడు.నేను అలాంటి వ్యక్తినే ఇష్టపడతా' అని చెప్పుకొచ్చింది శ్రుతి హాసన్. ఇదే ఇంటర్వ్యూలో 'మీరు సింగలా.. రిలేషన్‌లో ఉన్నారా?' అనడిగితే.. 'ఇలాంటి ప్రశ్నలు నాకు నచ్చవ్. కానీ సమాధానం చెబుతా. నేను సింగిలే. ప్రస్తుతానికి నా రిలేషన్ కెరీర్‌తోనే' అని తెలిపింది శ్రుతి హాసన్. దిల్లీకి చెందిన ప్రముఖ డూడుల్ ఆర్టిస్ట్ శాంతను హజారికతో ప్రేమలో ఉన్నట్టు నాలుగేళ్ల క్రితం ప్రకటించిన శ్రుతిహాసన్.. ఇటీవలే అతనితో విడిపోయింది. ఈ విషయాన్ని ధృవీకరిస్తూ తన ఇన్‌స్టాలో పోస్ట్ కూడా పెట్టింది. ఈ నేపథ్యంలో ఈ ఇంటర్వ్యూలో చెప్పిన సమాధానాలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**